ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

45వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

16 పేజీలు

ఎడివిటి ఫీచర్ - చిత్తూరు

శుక్రవారం 22-8-2025

ఆటుపోట్లు ఎదురైనా..

ఆత్మవిశ్వాసంతో ముందడుగు

- ప్రతి అక్షరం 'నిస్సహాయుల' పక్షం
- ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక

తెలుగు నేలపై చైతన్య కిరణం ప్రజాశక్తి... 'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'గా సాగుతూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి అసలుసిసలైన ప్రతీక.. ఇది అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చి చెండాడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజ మెత్తుతుంది. నిస్సహాయుల తరుపున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పుకు విశేష కృషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రిక. ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండాదండ. అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతోంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. కరోనా సమయంలో కొంత వెనుక పట్టు పట్టినా మళ్లీ 'తగ్గేదేలే' అంటూ ముందుకు సాగుతోంది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. అంచెలంచెలుగా ఎదుగుతూ 45వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం.

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

1980 సంవత్సరపు ఆఖరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న 'ప్రజాశక్తి' ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరో వైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమ బెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటి వరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది. ఆ ప్రకారం 1981, ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు–దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీలవాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్.నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు. ఉద్యమ శ్రేయోభిలాషి కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి.రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు. ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది. ఆ తరువాత క్రమక్రమంగా 'ప్రజాపత్రిక'గా రూపుదిద్దుకుంటూ అన్ని రకాల వార్తలకూ చోటు కల్పిస్తూ 'పేదల' గొంతుకగా ఇప్పటికీ అంచెలంచెలుగా అభివృద్ధి బాటలో పయనిస్తోంది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలి పోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్య భాగస్వామి అయింది. ప్రజాస్వామ్య ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమైన రోజునే ప్రత్యేక సంచిక విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పటి నుంచి నెలరోజుల పాటు మోటూరు హనుమంతరావు.. ప్రతిరోజూ ఇదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికితోడు కదం తొక్కించే శీర్షికలు, నాదెండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలుబొమ్మలు" అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ నెల రోజులూ ప్రజాశక్తి.. ప్రజాస్వామ్య ఉద్యమాభిమానుల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్టించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. అలాగే ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీ పడి విడుదల చేయడానికి కృషి జరగడంతో పత్రికను సీరియస్‌గా తీసుకోవడం పెరిగింది. వివిధ ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన



విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న సుందరయ్య, వేదికపై నంబూద్రిపాద్, మోటూరు హనుమంతరావు (ఫైల్ ఫొటో)

కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో కవరేజ్ కూడా మెరుగైంది. ఆ రోజులలో సత్తెనపల్లి సమీపంలోని కోళ్లూరు దగ్గర ఒక పెద్ద పడవ ప్రమాదం జరిగిన వార్తను ప్రజాశక్తి ఒక్కటే ఇవ్వడం పత్రికా రంగంలో సంచలనమైంది.

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ఉండటం వంటి అంశాలపై ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు హనుమంతరావు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో ధీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి మద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫొటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పనిచేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంతో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ భోఫోర్సు కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. భోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి సాయంత్రం మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1990 ప్రజాశక్తికి మరోమలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది. 1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్నంలో మూడో ఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

కొత్త పుంతలు

2000లో నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో ప్రజాశక్తి పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం, అనంతపురం ఎడిషన్లు వచ్చాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, పునాది, మారిన దృక్పథం ఇవన్నీ ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి.

సామాన్యులకు భరోసా..సంపన్నులకు ప్రోత్సాహం

జనరంజకంగా కూటమి ప్రభుత్వం

'ప్రజాశక్తి'తో ఎంఎల్ఏ కలికిరి మురళీమోహన్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'సామాన్యులకు భరోసాగా.. సంపన్నులకు ప్రోత్సాహకరంగా కూటమి ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తోంది' అని పూతలపట్టు ఎంఎల్ఏ డాక్టర్ కలికిరి మురళీమోహన్ చెప్పారు. సామాన్యుల సంక్షేమం విషయంలోనూ, సంపన్నులు ధైర్యంగా పెట్టుబడులు పెట్టే విషయంలోనూ సహాక సహకారాలు అందించడంలో రాజీలేని సహకారం అందిస్తోంది. ఏ కష్టం వచ్చినా అక్షయపాత్రలా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. 'ప్రజాశక్తి' 45వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆయన కూటమి ప్రభుత్వ 14 నెలల పాలనపై కూలంకుషంగా చెప్పారు. ఆయన మాటల్లోనే..

పూతలపట్టు నియోజకవర్గం పుట్టినప్పటి నుంచి పాలకులు వచ్చారు, పోయారు. ఎవరూ చేయనంత అభివృద్ధి నేను చేశాను అని భరోసాగా చెప్పగలుగుతున్నాను. కూటమి ప్రభుత్వంపై ఎవరిస్థాయిలో వారు బలమైన నమ్మకం, విశ్వాసంతో ఉన్నారు. గత ప్రభుత్వాన్ని మనం కళ్లారా చూశాం.. అరాచకం, అక్రమాలు, అవినీతి వారి చరిత్ర. అయితే కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతూ, సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకం హైవే ఎక్స్‌ప్రెస్‌లా దూసుకుపోతోంది. ఇచ్చిన ఐదు పథకాల్లో ఐదు పథకాలను ఇప్పటికే విజయవంతంగా అందించగలిగాం. యువకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబనను త్వరలోనే నెరవేరుస్తాం. ఇప్పటికే యువతకు ఉపాధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రినారా లోకేష్ విదేశీ స్వదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించి ఉపాధి కల్పనకు బాటలు వేస్తున్నారు.

నియోజకవర్గ పరిస్థితికి వస్తే ఇప్పటివరకూ 130 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. ఈ నియోజకవర్గంలో అభివృద్ధిని పట్టాలెక్కించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రభుత్వంలోని అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ కలెక్టర్ సారథ్యంలో సిసి రోడ్లు, చెరువు పూడిక పనులు, విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు పెద్దపీట వేశాం. ఉదాహరణకు పొరుగురాష్ట్రమైన తమిళనాడు యాదమరి – గుడియాత్తం రోడ్డును చూసి 'ఎగతాళి' చేసే పరిస్థితి నుంచి సుందరమైన రహదారి నిర్మాణంతో 'ఔరా' అనిపించేంత అందంగా వేయగలిగాం. అడవిలో ఉన్న క్రిష్ణంపల్లికి ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా ఊరూరా చుట్టుముట్టారు. ఊరికి రోడ్డుకు సంబంధం లేదంటూ బాధపడ్డారు. అయితే ఆరోజు ఒకే ఒక్క హామీ ఇచ్చా. నన్ను గెలిపించండి.. నాకు ఓట్లేయండి.. గెలిచిన వెంటనే ఈ రోడ్డును బాగుచేసి చూపిస్తా అన్నారు. చెప్పినట్లే మొదటిపని అదే చేశాను. ఆ ఊరంతా ఆనందం వ్యక్తం చేసింది. తవణంపల్లి చెరువు వర్షాలకు తెగిపోతే రోడ్డు పాడయ్యింది. మూడేళ్ల పాటు అభివృద్ధికి నోచుకోలేదు. ప్రజల సమస్యలు గుర్తించి ఒకటిన్నర రోజుల్లో ఆ రోడ్డును పునరుద్ధరింపజేయించాను. కరువు కాలంలో కడుపు నింపేది పాడిపరిశ్రమ. దీని ప్రాధాన్యత గుర్తించి మూగజీవాల నీడ కోసం వందలాది షెడ్లను ఐదు మండలాల్లో నిర్మించా. మామిడి రైతుల సమస్యను పరిష్కరించాలని పూత దశలోనే పరిశ్రమాధిపతులతో, మామిడి రైతులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించేలా చేశాను. మండలంలో నీటిశుద్ధి కార్యక్రమాలు చేపట్టి రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి నీటి పరీక్షలు చేయించాను.

ఇక ప్రపంచ ప్రఖ్యాతిగాంచింది కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయం. దేశ విదేశాల నుంచి ఇక్కడకు భక్తులు వస్తుంటారు. వారి సౌకర్యాలే ధ్యేయంగా ఇక్కడ సేవలను అందిస్తున్నాం.కాణిపాకంలో మాస్టర్‌ప్లాన్‌కు ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మాస్టర్‌ప్లాన్ అభివృద్ధికి చర్చలు జరిగాయి. మరో 50–60 సంవత్సరాల తరువాత వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలను కల్పించే చర్యలు చేపట్టాం. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా ఆలయ విస్తరణకు భూసేకరణ జరగాల్సి ఉంది. నేను ఎంఎల్ఏ అయిన తరువాత కాణిపాకం ఆలయ ఆదాయంపై ప్రత్యేక దృష్టి సారించి పది లక్షల పైన అదనపు ఆదాయం తెప్పించగలిగాం. అడ్మినిస్ట్రేషన్‌లో రాష్ట్రంలోనే టాప్ టెంపుల్‌గా నిలిచింది. ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో సిసిరోడ్లు, డ్రైనేజీ, స్మశాన ఇతరత్రా సమస్యలపైన 22.50 కోట్లు కేటాయించి అభివృద్ధి చేశాను. విద్య, వైద్యం, ఉపాధి సంబంధించి పూతలపట్టు, తవణంపల్లి, బంగారుపాళ్యం, ఐరాల మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాం. పి.కొత్తకోట ఆస్పత్రిని సిహెచ్‌సి గ్రామ సెంటర్‌గా అభివృద్ధి చేశాం. బంగారుపాళ్యం, ఐరాల, తవణంపల్లి పిహెచ్‌సిల అభివృద్ధికి డిఎంహెచ్ఓ సహకారంతో అభివృద్ధి చేస్తున్నాం. పూతలపట్టు మండలంలో గర్భిణులు డెలివరీకి వెళ్లాలంటే చిత్తూరు, తిరుపతికి వెళ్లాల్సి వస్తోంది. పి.కొత్తకోటలోనే ప్రసవం జరిగేలా చర్యలు తీసుకున్నాం. యాదమరి, బంగారుపాళ్యం మండల కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజీల కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. ఇది సక్సెస్ అవుతుంది. చిత్తూరు –కాణిపాకం మధ్యలో ఐటి టవర్‌ను తీసుకురానున్నాం. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ నేతృత్వంలో స్థల పరిశీలన జరుగుతోంది. అలాగే పూతలపట్టు – పి.కొత్తకోట మధ్యలో వంద ఎకరాలను ఎపిఐఐసికి ఇచ్చాం. ఇక్కడ 'సెజ్' రాబోతుంది. 50–60 చిన్న, మధ్యతరహా పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. పూతలపట్టులో జవహర్ నవోదయ, బంగారుపాళ్యం, తవణంపల్లి, యాదమరిలో తమిళనాడు నుంచి వచ్చే వర్షపు వృథానీటిని నిల్వ చేసేందుకు 'క్షీరసముద్రం' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ మూడు మండలాలకు తాగు, సాగునీరు సమస్య ఉండదు. దీంతో పాటు తిరుపతి నుంచి కండలేరుకు నియోజకవర్గానికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.

సేవా తత్పరులు

డాక్టర్ కె. కనకాచారి

ప్రజాశక్తి- యాదమరి

సేవా తత్పరులు డాక్టర్ కే.కనకాచారి ఉపాధ్యాయ వత్తిలో అంకితభావంతో పనిచేస్తూ ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయిలో చూడాలనే ఉద్దేశంతో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కషి చేస్తున్న ఉపాధ్యాయులే డాక్టర్ కే. కనకాచారి. ఈయన 32 సంవత్సరాలుగా ఉపాధ్యాయవృత్తిలో ఉన్నారు మొదటి ఏడు సంవత్సరాలు(1991–98) చిత్తూరు మహర్షి విద్యామందిర్‌లో పనిచేశారు. 1998 డీఎస్సీ లో యస్‌జిటిగా చేరి, 2009 హైస్కూల్ గణితోపాధ్యాయునిగా ఉద్యోగోన్నతి పొందారు. ప్రస్తుతం కాశిరాళ్ళ కే గొల్లపల్లి హైస్కూల్ ప్లస్‌లో పనిచేస్తున్నారు. మండలంలోని అటవీ ప్రాంతమైన డి.కె చెరువులో గణితోపాధ్యాయులుగా నాలుగు సంవత్సరాలలో 4 బ్యాచ్‌లకు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఆదివారాలలోనూ గ్రామంలోకి వెళ్ళి విద్యార్థుల బాగోగులు తెలుసుకొని, మధ్యాహ్నం వరకు గణితంపై పట్టు సాధించేవిధంగా తయారు చేసేవారు. దళవాయిపల్లె పాఠశాలలో అంకిత దీక్షతో, నిరంతరం పిల్లలకు విద్యాసామాగ్రి ఉన్నాయా లేదా అని లేని వారికి సొంతంగా తీసి ఇచ్చేవాడు. దళవాయి పల్లె పాఠశాల హెచ్‌యంగా పాఠశాలను నెంబర్ వన్ గా తీర్చిదిద్దారు. మండలంలో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ దళవాయిపల్లె విద్యార్థులే ఉండేవారు. ఆయన కుటుంబంలో తమ్ముళ్ళు, అక్కచెల్లెలు, భార్య మొత్తం ఎనిమిదిమంది ఉపాధ్యాయ వత్తిలో రాణిస్తున్నారు. పూర్వ విద్యార్థులు బ్యాచ్ తో కలసి చిన్ననాటి మిత్రుడు నూరమవ్‌కి రోడ్డు ప్రమాదంలో నడవలేక స్థితిలో ఉన్న వాడికి తన వంతుగా ఆర్థిక సాయంచేసి కంప్రెజర్ మీషన్ తీసి ఇవ్వడంలో తన పాత్ర అమోఘంగా అని చెప్పవచ్చు. ఈయన సేవ ధక్పదం గుర్తించి ప్రభుత్వం ఉత్తమ టీచర్ అవార్డు అందించింది.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సమావేశాలకు మంగళం...!

ప్రజాశక్తి -యాదమరి

ఎంతోమంది మేధావులు, ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా దళితుల సమస్యల పరిష్కారం కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటయ్యింది. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల మేరకు ప్రభుత్వం కమిషన్ ఆదేశాలను చట్టంగా మార్చాయి. దళితుల సమస్యల పరిష్కారంలో జిల్లా, మండల స్థాయి అధికారులు మూడు నెలలకు ఒకసారి సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కార ం చేందుకు చొరవ చూపాలని ఉత్తర్వులు జారీ చేసింది.

జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి తప్ప, పూతలపట్టు నియోజకవర్గంలో మాత్రం ఈ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశాలును మండల స్థాయి అధికారులు గాలికి వదిలేశారు. పూతలపట్టు నియోజకవర్గం లోని, బంగారుపాళ్యం ,తవణంపల్లి, ఐరాల, పూతలపట్టు,యాదమరి మండలంలో అధిక సంఖ్యలో దళితుల భూ సమస్యల తో తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అలాగే దళిత సంక్షేమ , అభివద్ధి పథకాలు, భూ సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలు అమలు అన్ని రకాల సంబంధించిన అంశాల పైన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సి ఉంటుంది.

మండల కమిటీలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చైర్మన్గా మండల తాసిల్దార్ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. మండల పరిధిలోని ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఎస్సీ ఎస్టీ ,సర్పంచులు ,వివిధ దళిత కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ నియోజకవర్గమైన పూతలపట్టులో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్క సమావేశం కూడా నియోజకవర్గంలోనే ఏ మండలంలోనూ జరగకపోవడం గమనార్హం.

పాడి పరిశ్రమ గౌరవప్రదమైన వృత్తి : శ్రీజ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ మహిళలకు పాడి పరిశ్రమను ఒక గౌరవప్రదమైన వత్తిగా మార్చిందని ఆ సంస్థ పిఆర్ఓ తెలిపారు. తెలుగులో శ్రీజ అంటే లక్ష్మి – సిరిసంపదల దేవత. శ్రీ వేంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ప్రధాన కార్యాలయం ఉన్న శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, వేలాది గ్రామీణ మహిళలకు ఆశ, గౌరవం, ఆర్థిక స్వేచ్ఛకు ఒక దీపస్తంభంలా నిలుస్తోందన్నారు. తమ పిల్లల నోట్‌బుక్‌ల కోసం డబ్బు అడగాల్సిన పరిస్థితి నుండి, వారి యూనివర్సిటీ ఫీజులను జమ చేయడానికి, గర్వంగా బ్యాంకులలోకి నడిచే స్థాయికి, శ్రీజకు చెందిన 29వేల మంది మహిళలు, ఇప్పుడు పాల బిల్లుల ద్వారా సంవత్సరానికి రూ.1 లక్షకు పైగా సంపాదిస్తూ 'లక్షపతి దీదీలు'గా మారారన్నారు. 2014లో ఎన్‌డిడిబి డెయిరీ సర్వీసెస్ సాంకేతిక సహకారంతో పూర్తిస్థాయి మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థ (ఎంపీవో)గా స్థాపించబడిన శ్రీజ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలోని 14 జిల్లాల్లో 1.20 లక్షల మంది మహిళా సభ్యులతో, ప్రపంచంలోనే అతిపెద్ద మహిళల యాజమాన్యంలోని పాల సంస్థగా ఎదిగింది. ఈ మహిళల్లో చాలా మంది (95శాతం) కేవలం రెండు, మూడు పాడి పశువులు ఉన్న చిన్న, సన్నకారు రైతులే. అయినప్పటికీ వారి సంకల్పం, శ్రీజ మద్దతు వారి జీవితాలలో ఒక కొత్త అధ్యాయాన్ని తెరిచాయి అన్నారు. గ్రామీణ మహిళల జీవితాలలో పరివర్తనాత్మక ప్రభావాన్ని గుర్తిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌కు, కుప్పం సమీపంలోని పోగురుపల్లి గ్రామం వద్ద 4 లక్షల ఎల్ ఎల్ పిడి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ డెయిరీ ప్రాసెసింగ్ ప్లాంట్, 30 ఎంటి సామర్థ్యంతో స్కిమ్డ్ మిల్క్ పౌడర్ ప్లాంట్ 2 ఎంటిపిడి సామర్థ్యంతో పశు

వుల దాణా తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి 47.49 ఎకరాల భూమిని మంజూరు చేసింది. శ్రీజ ప్రభావవంతమైన ప్రయాణం అంతర్జాతీయ గుర్తింపును పొందింది, 2023లో చికాగోలో ఇంటర్నేషనల్ డెయిరీ ఫెడరేషన్ (ఐడిఎఫ్) నిర్వహించిన, వరల్డ్ డెయిరీ సమ్మిట్‌లో 173 దేశాల సంస్థలను అధిగమించి డెయిరీ రంగంలో, మహిళా సాధికారతతో ఆవిష్కరణకు ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకుంది. నిర్మాణాత్మక మద్దతు, పారదర్శక వ్యవస్థలు, సామూహిక బలం సాధారణ మహిళలను 'లక్షపతి దీదీలు'గా ఎలా మార్చగలవో చూపిస్తూ, వారి జీవితాలలోకి శ్రేయస్సు, గౌరవం, కలలు కనే ధైర్యాన్ని తీసుకువస్తూ శ్రీజ ఒక ఆశాకిరణంగా నిలుస్తుందన్నారు.

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

స్వచ్ఛ సర్వేక్షన్

చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్
CHITTOOR MUNICIPAL CORPORATION

స్వచ్ఛంధ్ర

స్వచ్ఛ చిత్తూరు

స్వచ్ఛంధ్ర సాధరణలో భాగస్వాములౌదాం....
స్వచ్ఛ చిత్తూరును సాధిద్దాం...
స్వచ్ఛసర్వేక్షన్ 2024లో జాతీయ స్థాయిలో 273, రాష్ట్రస్థాయిలో 8 ర్యాంకు సాధనకు కృషి చేసిన నగర పాలక సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు అభినందనలు...ఇదే స్ఫూర్తితో 2025 స్వచ్ఛంధ్ర ర్యాంకింగ్‌లో అగ్రభాగంలో నిలుపుదాం....

చిత్తూరు నగరపాలక సంస్థ పాలక వర్గం

Swachhata
SS2025
Vote For Your City
SBM Urban

ప్రజాశక్తి
45వ
వార్షికోత్సవం

తెలుగు పత్రికారంగంలో
ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని
స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి చెందాలని,
విలేకర్లకు, సిబ్బందికి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

OPERATION DIVISION EXECUTIVES (APSPDCL)

M. MUNICHANDRA
Excutive Engineer, Operation, Chittoor

J. ANANDH
Dy.Excutive Engineer / RSD3 / Chittoor

A.V.S. SUBRAMANYAM PRASAD
Dy.Excutive Engineer / OSD/ Chittoor

P.KONDAIAH
Dy.Excutive Engineer / RSD1 / Chittoor

V.ARUN KUMAR
Dy.Excutive Engineer / OSD / PAIPALLI

MADHURI MOUNIKA E
Asst.Excutive Engineer / Tech / DO / Chittoor

K.VIVEKANANDA REDDY
Asst.Excutive Engineer / OPN / GREAMSPET

N RAMU
Asst.Excutive Engineer / OPN / K.R.Palli

R.RAJENDRA BABU
Asst.Excutive Engineer / OPN / Mittoor

P. CHIRANJEEVI (I/C)
Asst.Excutive Engineer / OPN / Santhapeta

M NARASIMHULU
Asst. Engineer / OPN / Puthalapattu

M. VISWA PRASAD
Asst. Executive Engineer / OPN / Reddigunta

M. RAJA (I/C)
Asst. Excecutive Engineer, Rural Chittoor

B SIVA KUMAR
Asst. Excecutive Engineer / OPN /Kothapalli

G.THARA DEVI
Asst. Executive Engineer / OPN / Paipalli

G. KRISHNA KISHORE
Asst. Executive Engineer / OPN / Aragonda

T.S. NEERAJA (I/C)
Asst. Executive Engineer / OPN / Irala

B KIRAN KUMAR (I/C)
Asst. Executive Engineer / Rural Irala

K. DEVI PRASANNA
Asst. Executive Engineer / OPN / Bangarupalyam

S. HEMA CHANDRUDU
Asst. Executive Engineer / Rural Bangarupalyam

K. GURRAPPA
Asst. Executive Engineer / OPN/ Yadamari



పేదవాని కడుపు నిండడమే చంద్రన్న లక్ష్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - పూతలపట్టు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం ఒక మాట చెబుతుంటారని 'రాష్ట్రంలో పేదవాడు ఆకలితో ఇబ్బందులు పడకూడదు' అని, ఈ నేపథ్యంలోనే అన్నాక్యాంటిన్ ఏర్పాటు దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని నియోజకవర్గ ఎంఎల్ఎ కలికిరి మురళీమోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సమీపంలో అన్నా క్యాంటిన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. పేదల కడుపు నింపుతున్న అన్నాక్యాంటీన్లను గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే కూల్చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకంతోనే అన్నాక్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తోందన్నారు. వికలాంగ పింఛన్లపై వస్తున్న ఆరోపణలపై తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొరబాబు, బాబురావు, అమర్నాథ్ నాయుడు, గిరిబాబు, హిమగిరి నాయుడు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


అన్నక్యాంటిన్‌కు భూమిపూజ చేస్తున్న ఎంఎల్ఎ



సహకార సంఘాన్ని లాభాల బాట నడిపిస్తా..!

పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ వి.చిత్రానాయుడు

ప్రజాశక్తి - యాదమరి

రైతు సేవే పరమావధి.. ప్రతి రైతుకూ సహకార సంఘం ద్వారా తక్కువ వడ్డీతో రుణాలను అందించడమే లక్ష్యం.. యాదమరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని లాభాలబాటలో నడిపించేందుకు కృషి చేస్తా' అని పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ వి.చిత్రనాయుడు అన్నారు. యాదమరి ప్రాథమిక సహకార సంఘం ఛైర్‌పర్సన్‌గా తనను ఎంపిక చేసినందుకు ఎంఎల్‌ఎ మురళీమోహన్‌కు, టిడిపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు డిసిసిబి ఛైర్మన్ సహకారంతో యాదమరి మండలంలో రైతులు, ఖాతాదారుల అభివృద్ధికి కొత్త మార్గాలను అన్వేషించి బ్యాంకు వ్యాపార అభివృద్ధికి దోహదపడే ప్రభుత్వ ప్రాతిపదిక పథకాలు, డ్వాక్రా, జెఎల్‌జి, చేనేత, అర్హులైన రైతులకు వ్యవసాయ రుణాలు అందించేందుకు కృషి చేస్తాను. ఎన్‌పిఎన్‌ను తగ్గించుకుంటూ రికవరీ నెట్‌గ్రోత్‌ను పరిశీలించి రుణాల బట్వాడా డిపాజిట్లు సేకరణ వంటి సౌకర్యాలను పెంచుకుంటూ యాదమరి సహకార సంఘాన్ని ఆదాయ బాటలో నడిపిస్తా. 'ప్రజాశక్తి' 45వ వార్షికోత్సవం పురస్కరించుకుని రైతుల సహకార సంఘం గురించి వివరించారు.

ప్రజాశక్తి : ఎంతమంది రైతులు సభ్యత్వం తీసుకున్నారు?

పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ : ప్రస్తుతం యాదమరి సహకార సంఘంలో 2631 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఈ సభ్యత్వాన్ని రానున్న రోజుల్లో రైతులతో మాట్లాడి మరింత పెంచేందుకు కృషి చేస్తా.

పజాశక్తి : ఎంతమంది రైతులకు ఎన్ని కోట్ల రుణాలను అందించారు?

పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ : మండల పరిధిలో ఇప్పటివరకూ 659 మంది రైతులకు 2.50 కోట్ల మేర రుణాలను అందించాం. ఇందులో సకాలంలో రీపేమెంట్స్ కాని బకాయిలు 60 లక్షల వరకూ ఉన్నాయి. రైతులతో మాట్లాడి వాయిదాల పద్ధతిలో రుణాలను చెల్లించేలా చర్యలు తీసుకుంటాం. సకాలంలో పూర్తిస్థాయిలో రుణాలను చెల్లించిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కింద వారికి మరికొంత రుణం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

ప్రజాశక్తి : మండలంలో ఎన్ని జెఎల్‌జి గ్రూప్స్ ఉన్నాయి. మరిన్ని పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ : మండల పరిధిలో ఇప్పటివరకూ ఏడు జిఎల్‌జి గ్రూప్స్ ఉన్నాయి. ఒక గ్రూపుకు 2.50 లక్షల రూపాయలు రుణాన్ని అందించారు. స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం కోసం ఎవరైతే జెఎల్‌జి గ్రూపు తరపున ముందుకు వస్తారో, వారికి మా డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి సహకారంతో, మరిన్ని జెఎల్‌జి గ్రూపులకు తక్కువ వడ్డీకే రుణాలను అందించేందుకు చర్యలు తీసుకుంటాం. సంఘం సభ్యులతో మాట్లాడి జెఎల్‌జి గ్రూపుల సంఖ్య పెంచి, స్వయం ఉపాధి ద్వారా వారికి జీవన ఉపాధి కల్పించేందుకు సహకార సంఘం కృషి చేస్తుంది.

ప్రజాశక్తి : రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు చేపట్టనున్నారు?

పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ : ప్రస్తుత తరుణంలో రైతులు వ్యవసాయం చేయాలంటే భయపడుతున్నారు. పొలం దున్నాలంటే ఖర్చులు భారీగా పెరిగాయి. సహకార సంఘం పరిధిలో ఉన్న ట్రాక్టర్లు, రోటోవేటర్లు, యంత్రాల మరమ్మతులు చేపట్టి రైతుల వినియోగానికి అందుబాటులో ఉంచుతాం. వ్యవసాయ యాంత్రీకరణకు అవసరమయ్యే యంత్రాలు, ఉపకరణాలు అందించేలా చర్యలు తీసుకుంటాం. అవసరమైన రైతులకు సంఘాల ద్వారానే మార్కెట్ ధర కంటే తక్కువ పశుదాణ, ఎరువుల విక్రయం, విత్తనాలు సరఫరా చేయటం వంటి కార్యక్రమాలు తీసుకొస్తాం.

ప్రజాశక్తి : ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అనుకుంటున్నారు?

పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ : సహకార సంఘ సభ్యులు, రైతుల సూచనలతో మండలంలో ప్రజాప్రయోజనాల కోసం సమాజశ్రేయస్సు కోసం ఎలాంటి అభివృద్ధి పనులు అవసరమో గుర్తిస్తాం. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు ప్రయత్నిస్తాం. ముఖ్యంగా ఇప్పటివరకూ సహకార సంఘంలో సభ్యులుగా ఉండి అర్హత ఉండి రుణాలు పొందలేని రైతులకు రుణాలు ఇవ్వడం, అవసరమైన యంత్రాలను సంఘం ద్వారా సమకూర్చడం, రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు సరఫరా చేయడం, జెఎల్‌జి గ్రూపులకు కొత్త రుణాలు అందించడం చేస్తాం. యాదమరి సింగిల్‌విండో భవనం పాతది కావడంతో భవనాన్ని ఆధునీకరించేందుకు నియోజకవర్గ ఎంఎల్‌ఎ, డిసిసిబి ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లి నూతన భవన నిర్మాణం మంజూరుకు చర్యలు తీసుకుంటాం.

సామాన్య కార్యకర్త నుంచి...

ఓ సామాన్య మహిళ రైతు కుటుంబంలో జన్మించి, టిడిపి కార్యకర్త స్థాయి నుంచి యాదమరి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్‌పర్సన్ స్థాయికి ఎదిగారు. యాదమరి మండలం బోధగుట్టపల్లి గ్రామ పంచాయతీ కొల్లంపల్లి గ్రామానికి చెందిన దొరస్వామినాయుడు కుమార్తె వి.చిత్రనాయుడు ఓ సామాన్య తెలుగుదేశం పార్టీ కార్యకర్త. 20 ఏళ్ల క్రితం పార్టీ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ మండల మహిళా అధ్యక్షురాలుగా, క్లస్టర్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలోనూ చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ పిలుపులు శక్తివంచన లేకుండా కష్టపడి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. క్లస్టర్ పరిధిలో పార్టీని విజయపథంలో నడిపించడానికి పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో ముందున్నారు. భవిష్యత్‌లో జిల్లాకు ప్రాతినిథ్యం వహించే స్థాయిలో ఆమెను 'నిలబెట్టే' అవకాశం లేకపోలేదు.

ప్రజా సేవకు మారుపేరు 'పెరియంబాడి'

చిత్తూరు మొదటి ఎమ్మెల్యే చిన్నమ్మ రెడ్డి

ప్రజాశక్తి -యాదమరి

ప్రజాసేవకు మారుపేరు పెరియంబాడి చిన్నమ్మరెడ్డి. ఆయనే చిత్తూరు మొట్టమొదటి ఎంఎల్‌ఎ. యాదమరి మండలానికి చెందిన కీర్తిశేషులు పెరియంబాడి చిన్నమ్మ రెడ్డి మృతిచెంది నేటికి సరిగ్గా 46 సంవత్సరాలు గడుస్తున్నా, ఆయన సేవలు మాత్రం ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఆయన హయాంలోనే పాఠశాలల అభివృద్ధికి తనవంతు విరాళాలను ఇచ్చి నిర్మాణాలు చేపట్టారు. చిన్నమ్మరెడ్డికి గుర్తుగా చిత్తూరు నడిబొడ్డున పిసిఆర్ హైస్కూల్, పిసిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నాయి. ఆయన సేవలు ఇప్పటికీ సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

నేటి రాజకీయాల్లో సేవను ఆశించలేం. అయితే ఆ రోజుల్లోనే ప్రజలకు తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చారు ఆయన. చిత్తూరుకు ఏడు కిలోమీటర్ల సమీపంలో ఉన్న యాదమరి మండలం పుట్టుకతోనే ఆయన భూస్వామి. వెయ్యి ఎకరాలకు పైగా భూమి ఉంది. ఆయన భూముల్లో చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ కూలీలు వందల సంఖ్యలో పనులు చేసుకుంటూ జీవనం గడిపేవారు. మండల చుట్టుపక్కల గ్రామాల నుంచి అతని వద్దకు వచ్చి సాయం కోరితే కదనకుండా సాయం చేసేవారు. అలా సాయం చేస్తూనే ఆయనకు ఉన్న భూముల్లో కొంతమేర వారి వద్ద పనిచేసిన వారికే జీవనోపాధిగా ఇచ్చేశారు.

పెరియంబాడి చిన్నమ్మ రెడ్డికి చిత్తూరుతో మంచి అనుబంధం ఉంది. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 1952వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ఉన్న సమయంలో ఇండియన్ కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్టు ఆశించారు. వారు ఇవ్వక పోవడంతో ఇండిపెండెంట్ స్వతంత్ర అభ్యర్థిగా 1952 లో చిత్తూరు ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. అటు తర్వాత 1957 లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా రెండవ సారి గెలుపొందారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చిత్తూరు నడిబొడ్డున ఉన్న హైస్కూల్‌ను అతని సొంత డబ్బులతో విరాళంగా ఇచ్చి కాలేజీ ఏర్పాటుకు కషి చేశారు. చిత్తూరు పరిసర ప్రాంతాలలో ఎక్కువగా రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉండటంతో రైతులను సమీకరించి రైతుల వాటాల ద్వారా చిత్తూరు సహకార సంఘం చక్కెర కోపరేటివ్ ఫ్యాక్టరీని స్థాపించారు. ఈ ఫ్యాక్టరీ స్థాపనకు ఎనలేని కషి చేశారు. అదేవిధంగా చిత్తూరు చర్చి వీధిలోని జీవకారుణ్య అన్నదాన సత్రంకు, నిర్మాణానికి విరాళం ఇచ్చారు ఆయన స్వగ్రామమైన యాదమరి లోని ఉన్నత పాఠశాల నిర్మాణాలు తన సొంత నిధులను విరాళంగా అందజేసి విద్యాభివద్ధికి కషి చేశారు చిన్నమ్మ రెడ్డి సతీమణి కష్ణవేణమ్మ. ఆమె పేరుతో కష్ణవేణి జూనియర్ కాలేజీ ఏర్పాటుకు కషి చేశారు. నిర్మాణానికి తన సొంత నిధులను విరాళంగా ఇచ్చారు. అప్పట్లోనే చిన్నమ్మ రెడ్డి కి మందీ మార్బలం వెంట తీసుకెళ్లేందుకు ఇష్టపడేవారు కాదు. జట్కా బండిలో నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చేవారు. యాదమరి మండలం చిత్తూరు నియోజకవర్గంలో చిన్నమ్మ రెడ్డి అంటే తెలియని వారు ఉండరు. ఆయన 1975వ సంవత్సరంలో ఆయన స్వగహంలో గుండెపోటుతో పరమపదించారు. ఆయన సతీమణి 1999లో మృతిచెందారు. వీరిరువురి జ్ఞాపకార్థం చిత్తూరులో పి సి ఆర్ జూనియర్ కళాశాల, కష్ణవేణమ్మ జూనియర్ కళాశాల ఉన్నాయి.

విద్యార్థుల భవితవ్యం ఉజ్వలం

'కాశిరాళ్ల' ఉన్నత పాఠశాలలో...

సకల సౌకర్యాలతో బోధన

పాఠశాలను సందర్శించిన జర్మన్ దేశస్తులు

ప్రజాశక్తి -యదమరి

'పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు విద్యను అందిస్తున్నాం' అని కాశిరాళ ఉన్నత పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఏపీ లలిత తెలిపారు. 'ప్రజాశక్తి' 45వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆమె స్కూలు విశేషాలను వివరించారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థుల భవితవ్యాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో టీచర్లు ముందున్నారన్నారు. సకల సౌకర్యాలతో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బోధనను 'ఉచితంగా' అందిస్తున్నట్లు చెప్పారు. 'నాడు-నేడు' ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి పాఠశాలలోని తరగతి గదులను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దాం. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులందరికీ కాశిరాళ్ల గొల్లపల్లి ఉన్నత పాఠశాల అందుబాటులో ఉంటోంది.

కాశిరాళ్ల కె.గొల్లపల్లిఉన్నత పాఠశాల 1981లో 25 మంది విద్యార్థులతో ప్రారంభమయ్యింది. నేడు కళాశాలగా ఆవిర్భవించింది. ప్రస్తుతం 520 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి, వారి అంకితభావం, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవన్నీ కలిసి పాఠశాలను విజయపతాకం వైపు నడిపిస్తున్నాం. పాఠశాల చుట్టూ పచ్చనిచెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రహరీగోడ చుట్టూ దేశనాయకుల, శాస్త్రవేత్తల, చిత్రపటాల పెయింటింగ్‌స విద్యార్థులకు ప్రేరేణ కల్పిస్తూ ఉత్సాహాన్ని కల్పించేలా చేయడంలో దోహదపడుతున్నాయి. పేద విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో తాగునీటి సమస్య పరిష్కారానికి ఉపాధ్యాయులంతా కలిసి 60వేల రూపాయలతో నూతన బోరు మోటారు సమకూర్చాం. పాఠశాలలో లక్షల రూపాయలతో దేశ నాయకుల ఆయిల్ పెయింటింగ్స్ గోడలపై వేయించాం. ఎవరో వస్తారో ఏదో చేస్తారని కాకుండా విద్యార్థుల భవిష్యత్ కోసం ఉమ్మడిగా చేస్తున్నాం.

అందుబాటులో సాంకేతిక విద్య

పాఠశాలల్లో చదివే మూడో తరగతి నుంచి పదో తరగతి వరకూ పుస్తకాలు, బ్యాగులు, దుస్తులను 'విద్యామిత్ర' ద్వారా అందిస్తున్నాం. కార్పొరేట్ తరహాలో గ్రామీణ విద్యార్థులకు ఉచితంగా సాంకేతిక విద్యను అందిస్తున్నాం. ప్రభుత్వం పాఠశాలల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేసింది. డిజిటల్ ఐఎఫ్‌పి ప్యానెల్ టీవీల ద్వారా డిజిటల్ టీచింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను అందించారు. విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని అలవాటు చేయాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా బాలల గ్రంథాలయాలను ఏర్పాటు చేశాం. పాఠశాలకు మంజూరయ్యే నిధుల్లో కొంతమొత్తం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మరికొంత వెచ్చించి నైతిక విలువలతో కూడిన పుస్తకాలను కొనుగోలు చేసి విద్యార్థులకు పుస్తక పఠనంలో ఆసక్తి పెంపొందిస్తున్నాం. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు నిర్వహణ బాధ్యతను అప్పగిస్తూ, రాబోయే రోజుల్లో నిర్వహణ బాధ్యతలు సక్రమంగా చేయడానికి దోహదపడేలా తర్ఫీదు ఇస్తున్నాం.

విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ

ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దష్టి పెట్టాం. ప్రభుత్వం బాల ఆరోగ్య రక్ష పథకం అందుబాటులోకి తీసుకొచ్చింది . విద్యార్థుల్లో తలెత్తే ఆరోగ్య సమస్యలకు వైద్యులు పరిష్కారం చెబుతున్నారు.మధ్యాహ్న బోజనాన్ని వేళకు అందిస్తున్నారు. వివిధ రకాల మెనూలతో ప్రతిరోజూ విటమిన్లతో కూడిన భోజనం, ఆకుకూరలు, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, రాగిజావ ఇస్తున్నాం.

సాంస్కృతిక క్రీడా రంగాల్లో

పాఠశాలలో ఆహ్లాదమైన వాతావరణంలో విద్యార్థులకు చక్కని క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాం. ఎక్కడ క్రీడా పోటీలు జరిగిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థుల కంటే మెరుగైన ప్రదర్శనలు కనబరుస్తున్నారు. అథ్లెటిక్స్ పోటీల నుంచి సాంస్కృతికం వరకు వీరు రాణిస్తున్నారు. పాఠశాలల విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లోను సత్తా చాటుతున్నారు. గత ఏడాది నుంచి యోగా అమలు చేస్తున్నాం. జాతీయ సమైక్యత పండుగలు వస్తే ఆయా వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకుంటున్నారు. రాష్ట్రస్థాయి వినియోగదారుల ఫోరం అంశంపై పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి బహుమతులు పొందారు. జిల్లా స్థాయిలో బాలికల రక్షణ, చైల్డ్ ప్రొటెక్షన్ అంశంపై జిల్లా స్థాయిలో విద్యార్థులు బహుమతులు సాధించారు.

ప్రధానోపాధ్యాయురాలు లలిత

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ
ఎపి లలిత, కళాశాల ప్రిన్సిపాల్

కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతి ఏటా కృషిచేస్తున్నాం. .ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సబ్జెక్టు వైస్‌గా వారికి తర్ఫీదు ఇచ్చి, వారిలోని సజనాత్మకను వెలికి తీసేందుకు పాఠశాలలో ఉపాధ్యాయుల బందం అంకితభావంతో పనిచేస్తుంది. అలాగే ఈసారి పదవ తరగతి ఫలితాలు 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వారికి అవసరమైన శిక్షణ ఇస్తున్నాం.

మాదిరెడ్డిపల్లిని అభివృద్ధిపథంలో నడిపిస్తా

టిడిపి వాణిజ్య విభాగ కార్యదర్శి విజయేంద్రయాదవ్

ప్రజాశక్తి - యాదమరి

'ప్రజాసేవలో నావంతు సేవా సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ, పార్టీ అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ అందిస్తూ, మాదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీని అభివృద్ధిపథంలో నడిపించడమే లక్ష్యంగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటా' అని టిడిపి వాణిజ్య విభాగ కార్యదర్శి విజయేంద్రయాదవ్ చెప్పారు. 'ప్రజాశక్తి' 45వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆయన మాట్లాడారు.

మాది యాదమరి మండలం మాదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పాతపాలెం గ్రామం కుప్పయ్య కుమారుడు విజయేంద్రయాదవ్. ప్రభుత్వం అమలు చేస్తున్న 'పి4' కార్యక్రమంలో నావంతు భాగస్వామ్యం ఉండాలని నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసి, వారి పిల్లల చదువులకు నా వంతు సాయం అందించాలన్న ఉద్దేశంతో మాదిరెడ్డిపల్లి, అత్తివారిపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో టిడిపి చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందున్నాం. టిడిపి ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ సందర్భంగా బొమ్మనచేను, అత్తిగారపల్లి, పాతపాలెం, మాదిరెడ్డిపల్లి గ్రామాల్లో 'సూపర్‌సిక్స్' పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, సామాజిక పెన్షన్లు అందుతున్నాయా? లేదా అని ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాం. ఎవరికైనా అందకపోతే అధికారులతో మాట్లాడి ఆ కుటుంబానికి నేనుంటాను అని భరోసా ఇచ్చాం. అనతికాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూతలపట్టు నియోజకవర్గ ఎంఎల్ఎ మురళీమోహన్‌కు అత్యంత సన్నిహితంగా ఉంటూ మాదిరెడ్డి పల్లి పంచాయతీ అత్తిగారిపల్లిలో మౌలిక వసతులు గుర్తించి ఒక్కొక్కటిగా చేపడుతున్నాం. ప్రజాసంక్షేమ పథకాలను అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. రానున్న 'స్థానిక' ఎన్నికల్లో పార్టీ తనకు ఏ అవకాశం ఇచ్చినా ఆ బాధ్యతను వినమ్రతతో స్వీకరించి వందశాతం న్యాయం చేసేలా అంకితభావంతో పనిచేస్తాను.

యాదమరికి తలమానికం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్

ప్రజాశక్తి - యాదమరి

యాదమరికి తలమానికం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్. అత్యాధునిక సదుపాయాలతో మొట్టమొదటిసారిగా యాదమరి నందు చిత్తూరు స్మార్ట్ టెర్మినల్ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో 44ఎకరాల విస్తీర్ణంలో 2010లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పనులు ప్రారంభించారు .చెన్నై -బెంగళూరు పెట్రోల్ ,డీజిల్ పైప్‌లైన్ 340 కిలోమీటర్ల మేర వేశారు. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో యాదమరి నందు స్టాక్ పాయింట్ ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ పూర్తిస్థాయిలో 2013 నుండి పెట్రోల్ డీజిల్ ఐదు జిల్లాలకు సరఫరా చేస్తోంది. ఇందులో పెట్రోల్, డీజిల్ నిల్వ ఉంచేందుకు 14 ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రమాదవశాత్తు ఏదైనా పొరపాటు జరిగితే వాటర్ ట్యాంకులు రెండు ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ నందు 65 మంది ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ టెర్మినల్ మార్కెటింగ్ డివిజన్, పైప్‌లైన్ డివిజన్ ఇరువురు సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు. యాదమరి నందు నెల్లూరు, కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, తమిళనాడు రాష్ట్రం వేలూరు కు ప్రతి రోజూ 100 నుండి 150 లారీల వరకు డీజిల్ పెట్రోలు సరఫరా చేస్తున్నారు . ఈ టెర్మినల్ ఏర్పడడంతో చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగాయి. 350 వరకు లారీ డ్రైవర్లు, క్లీనర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఏర్పడడంతో ఆయిల్ కార్పొరేషన్ వారు దాని చుట్టూ పరిధిలో ఉన్న కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని గ్రామాల ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మినరల్ వాటర్ ప్లాంట్, సోలార్ వీధి లైట్లు, నీళ్ల ట్యాంకులు, పాఠశాలలకు టీవీలు ఫర్నిచర్ మొదలగు సౌకర్యాలు కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కేటాయించిన నిధులతో గ్రామీణ ప్రాంతాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

MONTECARLO
Born to Achieve
सत्यमेव जयते
NATIONAL HIGH WAY AUTHORITY OF INDIA
Dedication to Quality
apco
INFRATECH PVT. LTD.
TURNING VISION INTO REALITY
भा रा रा प्रा
NHAI
EKK INFRASTRUCTURE LTD
INDIA
KNRC
K N R Constructions Limited
DILIP BUILDCON LIMITED
INFRASTRUCTURE & BEYOND
IRB
INFRASTRUCTURE DEVELOPERS LTD

ROAD SAFETY TIPS
DO NOT TEXT OR CALL WHILE DRIVING AND CROSSING THE STREET
USE HELMET WHEN DRIVING OR RIDING MOTORCYCLES AND BICYCLES
DO NOT DRINK ALCOHOL IF YOU WILL DRIVE LATER
MAINTAIN YOUR VEHICLE IN OPTIMUM PERFORMANCE
DO NOT DRIVE IF YOU ARE SLEEPY
ALWAYS COMPLY WITH TRAFFIC RULES AND REGULATIONS INCLUDING SPEED LIMITS
ALWAYS WEAR YOUR SEATBELT
GIVE COURTESY TO OTHER CARS AND PEDESTRIANS; AVOID JAYWALKING
IF YOU ARE ON MEDICATION, BEFORE DRIVING ASK YOUR DOCTOR IF YOUR MEDICINE INDUCES SLEEP
#ROAD SAFETY
ALWAYS FOLLOW TRAFFIC RULES

SHRESTA HOSPITAL
#23-342/1, Beside Water Service Station, Puttur Road, Kongareddypalli,
CHITTOOR
ప్రజాశక్తి 45 వ వార్షికోత్సవం
సర్జికల్ స్పెషాలిటీ సర్వీసెస్
జనరల్ సర్జరీ
ల్యాప్రోస్కోపిక్ సర్జరీ
థైరాయిడ్ సర్జరీ
రొమ్ము సర్జరీ
పిత్తాశయం సర్జరీ
క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు
ప్రసూతి & గైనకాలజీ
ఎండోస్కోపి
సిస్టోస్కోపి
అపెండిక్స్ శస్త్ర చికిత్స
క్యాన్సర్ నివారణ టీకా
గర్భాశయ శస్త్ర చికిత్స
ట్యూబెక్టమీ చికిత్స
సంతాన ప్రాప్తి సేవలు
సాధారణ ఆరోగ్య పరీక్షలు
ముందస్తు సంరక్షణ
గర్భ సంరక్షణ
సాధారణ కాన్పులు
సిజేరియన్ విభాగం
SHRESTA HOSPITALS
ప్రజాశక్తి 45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Dr. Lokesh Bashyam, MBBS, MS (Manipal Hospital) FAMAS,
DIPMAS (College of AMASI),APMC-52097,
General & Laparoscopic Surgeon Mob: 7386963388, Ph: 08572-358516
Dr. G. Shalini, MBBS, DNB (OBG)
Obstetrician, Gynacologist, Infelity Specialist&
Laparoscopic Surgeon, Mob: 7386963388, Ph: 08572-358516

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా

హృదయపూర్వక శుభాకాంక్షలు

కె. సేతు మాధవ్
అసిస్టెంట్ ఎక్సిక్యూటివ్ ఇంజినీర్
ఆర్.డబ్ల్యుయస్ బంగారుపాళ్యం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు

పి. గోవర్ధన్ క్రిష్ణ,
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయితీ రాజ్ శాఖ
బంగారుపాళ్యం మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రజల పక్షాన నిలిచి నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

పి. నాగేశ్వర రావ్, యం.ఈ.ఓ-1
రమేష్, యం.ఈ.ఓ-2
బంగారుపాళ్యం (మం), చిత్తూరు జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు

వావిల్‌తోట శ్రీకాంత్‌రెడ్డి
వై.యస్.ఆర్.సి.పి మండల కన్వీనర్,
పూతలపట్టు మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

A Gateway to Success
Estd : 2009

విద్య ఆర్ట్స్ & సైన్స్ డిగ్రీ కళాశాల

సరికొత్త ఆలోచనలతో, నూతనమైన పటిష్ట విద్యావిధానంతో అద్భుత ఫలితాలతో ఆదర్శంగా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది మా

విద్య డిగ్రీ కళాశాల

COURSES OFFERED
B.Com., (C.A.), B.Sc., (M.S.C.S)
ఉన్నతమైన భవిత కోసం - ఉత్తమమైన కళాశాలలో చేరండి

విద్య వారి
యజ్ఞ సాయి జూనియర్ కాలేజ్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ) సాయినగర్, యాదమరి - 517 422

COURSES:
M.P.C.+ EAMCET (E.M./T.M)
Bi.P.C + NEET (E.M./T.M)
C.E.C + CA (E.M./T.M)
M.E.C + CA (E.M./T.M)

మండలంలోని అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం కలదు.

Dr. K. Vasu, M.Sc., M.Phil., Ph.D.,
M. Siva Kumar, B.Com., LL.B., LL.M.,

2025 పదవ తరగతి ఫలితాలలో 53% శాతము విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించిన విద్యా సంస్థ

Name	Marks	H.T.No.
J. YUVAA DEEPU	585/600	2520102603
M. KESINI PRIYA	584/600	2520102125
K. LAYA	584/600	2520102569
M. SOMESWAR REDDY	582/600	2520101425
K.JAHNAVI	577/600	2520102809
C. CHARITH TEJA	575/600	2520102949
B. RISHITHA	573/600	2520101961
G. NISHA	572/600	2520102697
M. ISWARYA	572/600	2520101563
G. KAVYA SREE	572/600	2520102695
K. SAI SATHVIKA	570/600	2520101859
R. BHUVANESWARI	568/600	2520101551
P. ASHWITHA	565/600	2520102029
V.M. YAMUNA	565/600	2520102293
B. PRANATHI	557/600	2520102607
T. KEERTHANA	556/600	2520102287
T. LALITH SAI REDDY	554/600	2520102929
MD.SAAD	551/600	2520102673
M. GEETHIKA REDDY	547/600	2520102897
K. CHARAN TEJA	545/600	2520102339
B. VARUN SAI YADAV	542/600	2520101875
S. SRAVANI	529/600	2520102335
K. THARUN KUMAR REDDY	527/600	2520102531
K. VISHNU TEJA	521/600	2520101711
V. N. PRERANA	517/600	2520102765
B. CHARAN SAI	517/600	2520102079
S. ROSHAN	515/600	2520101771
R. ANU	515/600	2520102851
S. RAHUL	513/600	2520102485
V. BINDHU SREE	511/600	2520102227
N GANESH KUMAAR REDDY	509/600	2520102127

వేలాది మంది విద్యార్థులలో కొద్దిమందికి మాత్రమే అత్యధిక మార్కులు రావడం గొప్పకాదు!
తక్కువ మంది విద్యార్థులతోనే ఎక్కువ మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తూన్న ఏకైక విద్యాసంస్థ

Admissions are in Progress
Classes : Nursery to Grade X

ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 మార్కులకు పైగా **సరికొత్త రికార్డు**

ప్రతి ముగ్గరిలో ఒకరికి 550 మార్కులకు పైగా **సరికొత్త సెన్సేషన్**

Out of 57 Students
570 Above - 10 Students
550 Above - 17 Students
500 Above - 30 Students

Rainbow's
CBSE | STATE BOARD
www.rainbowsschool.in

Correspondent : M.Mohan Reddy M.Sc., B.Ed., M.Phil.
Mobile : 9441643493,7093428904.

ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారిస్తున్న రెవెన్యూ అధికారులు

భూ సమస్యలతో పేదలు సతమతం

చిత్తూరు జిల్లాలో గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో పేదల భూములపై కన్నేసిన పెద్దలు దౌర్జన్యంగా రికార్డులు మార్చేసి పేదలను ఇబ్బందులు పెట్టారు. ఆ ఇబ్బందులు భరించలేకే ఆ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పిన జిల్లా ప్రజానీకం ప్రస్తుతం కూడా అదే సమస్యలతో బాధపడుతున్నారు. ప్రభుత్వ మారిన తర్వాత తమ ఆధీనంలో ఉన్న భూములు తమకు దక్కుతాయని ఆశతో ఎదురుచూస్తున్న సామాన్య ప్రజలకు ఆశ నీరుగారి పోయింది.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చిన ప్రస్తుత పాలకులు దానికి విరుద్ధంగా భూ సమస్యలను పరిష్కారం చేయకుండా ఇంకా పెద్దది చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఎవరు అనుభవంలో ఉన్న వాళ్ళ భూములకు రికార్డులు రెడీ చేసి ఇస్తామని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ జిల్లాలో ఉన్న కొంతమంది రెవెన్యూ అధికారుల వ్యవహారం వలన ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతున్నది. ప్రజలు భూ సమస్యలపై సతమతమవుతున్నారు. ప్రతి సోమవారం సమస్యల ప్రజా సమస్యల పరిష్కారవేదిక గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నప్పటికీ రోజురోజుకీ రెవెన్యూ సమస్యలు పెరుగుతున్నాయి. జిల్లా అధికారులు పలాన భూ సమస్య పరిష్కారం చేయండి అని ఆదేశాలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు పై అధికారుల ఆదేశాలను లెక్క చేయడం లేదు. ప్రధానంగా కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లో భూ సమస్యలుగా కోకొల్లలుగా ఉన్నాయి.

అనేక సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్న భూములకు కూడా రెవెన్యూ రికార్డుల్లో వేరే వారి పేర్లు తారుమారు చేసి పట్టా పాస్ పుస్తకాలు వారికి ఇస్తున్నారు. అనుభవంలో ఉన్న వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. అనుభవంలో ఉన్న రైతులు రెవెన్యూ కార్యాలయం దగ్గరకు వెళితే రికార్డులన్నీ వారి పేరుతో ఉన్నాయి. మీకు సంబంధం లేదని నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారు.

ఇటీవల పెద్దపంజాని మండలంకు చెందిన వాసు అనే రైతు అనుభవంలో ఉన్న భూమిని వేరే వారికి కేటాయించారు. జిల్లా అధికారులు పలమనేరు రెవెన్యూ డివిజన్ అధికారి స్వయంగా వెళ్లి పరిశీలించి రైతుకు న్యాయం చేయాలని కింది స్థాయికి తెలియజేసిన వీఆర్‌ఓ స్థాయి రెవెన్యూ అధికారులు లెక్కచేయడం లేదు. అతనికి అధికార పార్టీ అండదండలున్నాయని బహిరంగంగా చెపుతున్నారు. జిల్లా అధికారులు చెప్పినా కిందస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారంటే అవినీతి ఏ స్థాయిలో పేరుకుపోయిందో అర్థమవుతుంది.

ప్రభుత్వం పదే పదే అవినీతిని అరికట్టతాం.. అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటామని మాటలు ఘనంగా చెబుతున్న ఆచరణలో అది ఏమాత్రం జరగడం లేదు. అవినీతి అధికారులు సంవత్సరాల కొద్ది ఒకే ప్రాంతంలో ఉంటూ రాజ్యమేలుతున్నారు. బైరెడ్డిపల్లి, గంగవరం, పెద్దపంజాణి, పుంగనూరు ప్రాంతాల్లో ఈ దందా జోరుగా జరుగుతోంది. ప్రజలు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి భూ సమస్యల్లో ఎలాంటి తేడా లేదని వాపోతున్నారు. ఇల్లు లేని పేదలకు ఎస్సీ, ఎస్టీలకు భూములు ఇస్తామని ప్రభుత్వం నిర్ణయించిన మండలాల్లో ఉన్న ప్రభుత్వ భూములు పెద్దలు ఆక్రమించడంతో పేదలకు భూముల లేవని కుంటి సాకులు చెబుతున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. మరోపక్క పంచాయతీల ప్రకృతి వనరులైన గుట్టలు కొండలను సైతం యంత్రాలు పెట్టి చదును చేస్తున్న రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులు కూడా వారికి అండగా ఉంటున్నారని తెలుస్తున్నది. జిల్లా అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు పని చేస్తున్నారని విమర్శలు జిల్లాలో విన్నవిస్తున్నాయి.

ప్రతి సోమవారం జిల్లా కేంద్రమైన కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా అత్యధికంగా భూ సమస్యలే వస్తున్నాయి. అధికారులు మాత్రం సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆన్లైన్లో చేసిన వాటి పరిష్కారం కాకుండానే సమస్యలు పరిష్కారం అయిపోయినాయి అని మెసేజ్లు పెడుతున్నారు. మరి సమస్యలు పరిష్కారం అయిపోతే ప్రజలు రోజురోజుకి రెవెన్యూ సమస్యలపై ఎందుకు వస్తున్నారో రెవెన్యూ అధికారులే చెప్పాలి. గ్రీవెన్స్ డేలో కూడా పేదల సమస్యలు వినడానికి గంటలు తరబడి క్యూలైన్లో వేచి ఉండాలి. అధికార పార్టీ నాయకులు వస్తే పేదలను పక్కనపెట్టి అధికారులు వారిని ఆహ్వానించి వారి అర్జీలు తీసుకునే పరిస్థితి ఉంది. పద్ధతి అనుకున్న ప్రకారం అందరికీ ఒకే పద్ధతి పెట్టాలి. పేదలకు ఒక రకంగా అధికార పార్టీలకు ఒకరకంగా వ్యవహరించడం జిల్లా అధికారులకు తగదు. ఇప్పటికైనా ప్రజల భూసమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రజాగ్రహానికి చవిచూడాల్సి వుంటుంది.

- వాడ గంగరాజు
సిపిఎం జిల్లా కన్వీనర్

అభివృద్ధి బాటలో చిత్తూరు జిల్లా..

ఉమ్మడి చిత్తూరు జిల్లా విడిపోయి అన్నమయ్య, తిరుపతి జిల్లాలు వేరుపడ్డాక 32 మండలాలతో చిత్తూరు జిల్లా ఏర్పడి జిల్లా ప్రముఖ పర్యాటక కేంద్రంగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయం, పర్యాటక కేంద్రంగా కైలాస కోన ఉన్నాయి. చిత్తూరు కార్పొరేషన్, నగరి, పుంగనూరు, పలమనేరు, కుప్పం ఉన్నాయి.

చిత్తూరు జిల్లాగా విడిపోయాకా జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతూ జిల్లాలో వ్యవసాయం, ఉద్యాన పంటలు అభివృద్ధి చేయడంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలు మెండుగా ఉన్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తోంది. చిత్తూరు- తచూరు ఆరు లైన్ల రోడ్డు మార్గం పూర్తి చేస్తే చెన్నై నుండి బెంగుళూరుకు గంట వ్యవధిలో చేరుకోవచ్చు. చెన్నై -బెంగుళూరు బెల్లెట్ ట్రైన్ ట్రాక్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లా చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఇలా...

జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం పేరిట నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లాలో ఇప్పటి వరకు వచ్చిన అర్జీలో 55,460 అర్జీలను పరిష్కరించారు. దీపం 2 పథకం కింద 2025 ఏప్రిల్ నుండి జూలై వరకు 3,34,795 మంది ఎల్‌పిజి వినియోగదారుల ఖాతాలకు రూ. 28.56 కోట్లు జమ చేయడం జరిగింది. అలాగే 1,3379 చౌక దుకాణాల ద్వారా 5,34,721 రేషన్‌కార్డుదారులు 9,236 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతోంది. స్వర్ణకుప్పం- విజన్ 2029 పేరిట డాక్యుమెంట్ ఆవిష్కరించబడింది. ఎంబియన్స్, ప్రోటిన్, మథర్ డెయిరీ వంటి రెండు పరిశ్రమల నిర్మాణం పురోగతిలో ఉంది. మరో మూడు పరిశ్రమలకు ఒప్పందం కుదిరింది. మరో 14 పరిశ్రమలస్థాపన దిశలో ఉన్నాయి. ఈ పరిశ్రమలు పూర్తి అయితే 62వేల ఉద్యోగాలు వచ్చే అవకాశమున్నట్లు అంచనా.

జిల్లాలో చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, నగరి, కుప్పం ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించి రూ.5లకే భోజనం, టిఫన్ అందుతోంది. పి-4 విధానం ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యంతో ప్రవాసాంధ్రులు, సంపన్న కుటుంబాల ప్రోత్సహంతో పి-4 విధానంలో అత్యంత వెనుకబడిన 20 శాతం కుటుంబాలకు సహాయం చేసే కార్యక్రమం నడుస్తోంది. జిల్లాలో నిర్వహించిన సర్వే ద్వారా 42,852 మంది నిరుపేదలను 3,640 మంది మార్గదర్శకులతో ప్రత్యేక్షంగా దత్తత తీసుకొని వారికి ఆర్థిక, ఉద్యోగ అవకాశాలను కల్పించి స్వర్ణాంధ్ర 2047 సాకారం వేపు అడులేస్తోంది.

జిల్లాలో పల్లెపండుగ ద్వారా ఇప్పటి వరకు రూ. 85కోట్లతో పనులు ప్రారంభించారు. 1,454 సిసీరోడ్లు పూర్తి కాగా రూ.19 కోట్లతో ప్రారంభించిన 33 బిటి రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి. రూ.3.27 కోట్లతో ప్రారంభించిన 17 ప్రహరీ గోడల పనులు పూర్తి కాగా మరో 17 పనులు పురోగతి ఉన్నాయి. స్వామిమిత్ర సర్వేలో డ్రోన్ టెక్నాలజీ ద్వారా జిల్లాలోని 781 గ్రామాలలో డ్రోన్ సర్వే పూర్తి చేశారు. 60 గ్రామాలలో గ్రౌండ్ ట్రూథింగ్ పనులు పూర్తి చేశారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 2,69,805 మంది పింఛన్ దార్లకు రూ.556 కోట్లు అందించారు. ఇక ప్రజారోగ్య విషయానికి వస్తే కుప్పం పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ నెర్వ్‌సెంటర్ ఏర్పాటు, 13 వైద్య ఆరోగ్య కేంద్రాల అనుసంధానం జరిగింది.

జిల్లాలో 44 చంద్రన్న సంచార రథాలతో ఇంటింటికీ వైద్యసేవలు, 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల ద్వారా ఆరోగ్య సేవలు, మాతృవందనం కింద 3,860 మంది మొదటి కాన్పు గర్భవతులకు రూ.2.21 కోట్లు, 1,264 మంది రెండవ కాన్పు గర్భవతులకు రూ.180 కోట్లు అందించారు. ఎన్‌టిఆర్ వైద్యసేవ పథకం ద్వారా ఐదు లక్షలు వార్షిక ఆదాయం లోపు ఉన్న వారికి వెయ్యి రూపాయలు వైద్య ఖర్చు పైబడిన 3,255 జబ్బులకు నెట్వర్క్ ఆసుపత్రుల్లో రూ. 25లక్షల వరకు ఉచితంగా అందుతోంది. జిల్లాలో ఏప్రిల్ 2025 నుండి ఆగస్టు వరకు 47,725 మందికి రూ. 91 కోట్లు, ఆరోగ్య ఆసరా ద్వారా 15,711 మందికి రూ. 7.80 కోట్లు ఖర్చు చేశారు.

మెగా డిఎస్‌సి ద్వారా జిల్లాకు 1,473 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కానున్నాయి. తల్లికి వందనం పేరుతో జిల్లాలో 2,23,201 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో విద్యార్థికి రూ.15వేలు చొప్పున రూ.335 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయి. మెగా పిటియం 2.0 తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య దృఢమైన బంధాన్ని పెంచేలా నిర్వహించిన మెగా పిటియం 2.0 కార్యక్రమంలో జిల్లాలో 2,829 పాఠశాలల నుండి 4,98,683 మంది భాగస్వాములైయ్యారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జిల్లాలో 2,525 పాఠశాలల్లో ఉన్న 1,31,754 మంది పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో అందిస్తున్నారు. ఈ ఏడాది రూ. 33కోట్లు వెచ్చించి 1,44,400 మంది విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర ద్వారా రవాణా భత్యం నెలకు రూ.6వేలు అందిస్తోంది. ఇలా జిల్లాలో ప్రభుత్వ పథకాల్లో మనబడి- మన భవిష్యత్తు ఫేస్-2, భూములు రీసర్వే, ఐసిడిఎస్ సేవలు, అన్నదాతా సుఖీభవ - పిఎం కిసాన్, ఆంధ్రప్రదేశ్ మైకో ఇరిగేషన్ ప్రాజెక్టు, సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ జిల్లాలో విస్తారంగా సాగు చేసిన తోతాపూరి మామిడి రకం మార్కెట్‌లో ధర తగ్గడంతో రైతులకు ప్రభుత్వం కిలోకు రూ.4లు అదనపు ధర చెల్లించింది.

జిల్లాలో 49 వేల మంది రైతులకు రూ.140 కోట్లు చెల్లించనుంది. ఎన్ఆర్ఈజిఎస్ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 90వేల కుటుంబాలకు 29.55 లక్షల పనిదినాలు కల్పించారు. రూ. 80కోట్లు వేతన రూపంలో చెల్లించారు. రూ.54 కోట్లతో మెటీరియల్ కంపోనెంట్ క్రింద చేపట్టిన పనులకు చెల్లించారు. కరువు జిల్లాలో నీటి కొరత నివారణ కోసం ఇప్పటి వరకు రూ.40కోట్లతో 6,574 పనులు పూర్తి చేసి 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.23 కోట్లతో 1,927 ఎకరాల్లో మామిడి, జామ, సపోట, నారింజ ఇతర పండ్ల మొక్కలు నాటడం ద్వారా 1,286 రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరింది.

జిల్లాను పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతూ ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు 765 సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు రూ. 125 కోట్లతో పెట్టుబడులతో ఉత్పత్తులను ప్రారంభించి 3,386 మందికి ఉపాధి కల్పించారు.

- కె. బాలసుబ్రమణ్యం,చిత్తూరు విలేకరి.

చిత్తూరు నియోజవర్గంలో జీజేఎం మార్క్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు ఎంఎల్‌ఏగా విజయం సాధించిన గురజాల జగన్మోహన్ నియోజవర్గ అభివృద్ధిలో తనదైన మార్క్‌తో ముందుకు సాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అనుహ్య విజయం సాధించిన తరువాత రాష్ట్రంలోనే మొదటి అన్న క్యాంటీన్‌ను పునఃప్రారంభించారు. చిత్తూరు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుకొనేందుకు వారంలో ఒకరోజు ఎంఎల్‌ఏ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యను అధికారుల సమక్షంలో పరిష్కరిస్తున్నారు. నియోజకవర్గంలోని అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నియోజవర్గంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారు.

పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు.. ఏడాది సుపరిపాలన పేరిట నియోజవర్గంలోని గడపగడపకు వెళ్ళి ప్రజాసమస్యలను తెలుకుని డ్రేనేజీ, రోడ్లు నిర్మాణం, తాగునీటి సమస్యలపై అక్కడికక్కడే పరిష్కరం చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ప్రభుత్వ నిధులతో కొన్నైతే తన స్వంత నిధులను కూడా జిజేఎం ఛారిటబుల్‌ట్రస్ట్ నిధులతో చేపట్టారు.

నగర పాలక సంస్థలో చేపట్టన పనులు...

అన్న క్యాంటీన్ పురుద్ధరణ రూ.10లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్ కింద సీసీరోడ్లు, డ్రైన్లు, బోర్ల తవ్వకం మోటార్ పంపులు ఏర్పాటు రూ.5.80కోట్లు, 15 ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, బీటీ రోడ్లు, తాగునీరు 7.18 కోట్లు, ఎన్‌సీపి నిధులు చిన్నపిల్లల పార్క్‌ల నిర్వాహణ, గ్రీనరీ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు రూ. 92లక్షలు, ఎంపి ల్యాడ్ ద్వారా సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, స్మశాన వాటికల కాంపౌండ్ వాల్స్ రూ.39 లక్షలు, నగరంలో రహదారుల శుభ్రత కోసం 3 స్వీపింగ్ యాంత్రాల కోసం రూ.1.48కోట్లు, లెనిన్ నగర్ డంపింగ్ యార్డు శుభ్రత కోసం రూ.3.89 కోట్లు, శానటరీ లెండ్ ఫిలింగ్ నిర్వహణకు రూ.13 లక్షలు, అడవిపల్లి రిజర్వాయన్ నుంచి చిత్తూరు నగరానికి తాగునీటి అవసరాల పైపు లైన్లకు రూ.4.58 కోట్లు, చిత్తూరు ఫారెస్టు డబుల్ రోడ్డు నిర్మాణం రూ.4.20కోట్లు, వెంకటేశ్వరా నేషనల్ పార్క్ వెదురురాణ్యం రూ.1.40 కోట్లు, 14వ వార్డు ప్రశాంత్ నగర్‌లో మైనార్టీ సోదరుల ప్రార్థనా మందిరానికి0.67 సెంట్ల భూమి కేటాయింపు, డ్వాక్రా మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ, కుట్టుమిషన్లకు రూ.2.5కోట్లు, ఎపిఎస్‌ఎస్‌డిసి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా 2వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడం జరిగింది. చిత్తూరు నియోజకవర్గంలో సిఎం సహాయ నిధి 85 మందికి రూ.1.3కోట్లు, 33కెవి సబ్‌స్టేషన్ రెండు ప్రాజెక్టుల మంజూరు కొత్త లైన్లు ఏర్పాటు, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల కోసం రూ. 14 కోట్లు, చిత్తూరు ఎంపి సహకారంతో కాట్పాడి -తిరుపతి డబుల్ లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.1332 కోట్లు మంజూరు.

గుడిపాల మండలంలో పనులు...

27 గ్రామ పంచాయితీలో సీసీ రోడ్ల నిర్మాణం రూ.10 కోట్లు, 131 గోకులం షెడ్ల నిర్మాణం కోసం రూ.2.62కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం రూ.50 లక్షలు, గుడిపాల వైజంక్షన్ ఐరన్ ఫ్యాక్టరీ నుంచి తమిళనాడు బార్డర్ వరకు సిసి, బిటి రోడ్డు నిర్మాణం రూ.4 కోట్లు, గుడిపాల మండలంలో జడ్పీ జనరల్ ఫండ్స్ నుంచి సీసీ రోడ్లు నిర్మాణం కోసం రూ.23 లక్షలు, గ్రామీణ నీటి సరఫరా, జల్‌జీవన్ మిషన్ క్రింద 27 గ్రామ పంచాయితీలో సురక్షిత త్రాగునీటి కోసం బోర్ల త్వకం, మోటర్ పంపుసెట్ల ఏర్పాటుకు రూ.31 లక్షలు, పశువుల నీటి తొట్టెలు, ఇంకుడు గుంతల నిర్మాణం రూ. 9.9 లక్షలు, నాబార్డు నిధుల ద్వారా రామాపురం నుంచి సింగారపేట వరకు 2.25 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణం రూ.2.25కోట్లు.

చిత్తూరు రూరల్ మండలంలో.....

17 గ్రామ పంచాయితీలలో సీసీ రోడ్డు నిర్మాణం రూ.7.08కోట్లు, బిటి రోడ్లు నిర్మాణం రూ.3.26 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చిత్తూరు రూరల్ మండలంలోని పంచాయితీలో సీసీ రోడ్డు నిర్మాణం రూ. 1.80కోట్లు, పాడి పశువులకు నీడనిచ్చేలా 91 మినీ గోకులం షెడ్ల నిర్మాణాకి రూ.1.90 కోట్లు, సురక్షిత తాగునీటి కోసం బోర్లు, మోటార్ల ఏర్పాటుకు రూ.20 లక్షలు, పశువుల కోసం నీటి తొట్టెలు, ఇంకుడు గుంతల నిర్మాణం రూ.3లక్షలు, జిల్లా పరిషత్ గ్రాంట్ కింద సీసీ, బిటి రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ. 46.70లక్షలు, మండల ప్రజా పరిషత్ గ్రాంట్ కింద సీసీ, బిటి రోడ్డు కాంపౌండ్ వాల్ నిర్మాణం రూ.19.30లక్షలు, ఎంపి ల్యాండ్ ద్వారా స్కూల్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ. 14.50 లక్షలు ఖర్చు చేశారు.

జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

చిత్తూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రస్తుత ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎంతో ఘనమైన చరిత్ర ఉన్న చిత్తూరు జిల్లా గత ప్రభుత్వంలో జిల్లాలు మార్పు చేసిన తర్వాత మూడు జిల్లాలుగా మార్పు అయింది. అందులో పాత జిల్లా పేరుతో చిత్తూరు జిల్లాగా ఉన్న 7 నియోజకవర్గాలు అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

చిత్తూరు జిల్లా కేంద్రం పేరుకే మాత్రమే గానీ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ గాని మెడికల్ కాలేజీ గాని ఇతర సౌకర్యాలు లేని పరిస్థితి. మధ్య తరగతి సామాన్య ప్రజలు వారి పిల్లలను ఉన్నత చదువులు చదవడానికి పక్క రాష్ట్రాలకు జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది పారిశ్రామికంగా అభివృద్ధి లేదు. దీంతో చదువుకున్న నిరుద్యోగ యువకులందరూ ఇతర రాష్ట్రాలకు వలస వెళు తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోకవర్గానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. అదే పద్దతిలో జిల్లా మొత్తం అన్ని నియోజకవర్గాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. జిల్లా రైతాంగానికే ఆదుకోవడానికి హంద్రీ- నీవా కాలువ వెంటనే పూర్తి చేసి నీరు అందించాలి. విభజన చట్టంలో భాగంగా పలమనేరు టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలి. ఎక్స్ప్రెస్ హైవే బుల్లెట్ ట్రైన్ లైన్లు చిత్తూరు జిల్లాలో పడుతున్న సందర్భంగా వాటి ఆధారంగా అభివృద్ధి కూడా అవకాశం ఉంది.

జిల్లాలో విస్తారంగా క్వారీ గ్రానైట్ విస్తరించి ఉంది. వీటిల్లో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఆ కార్మికులకు కనీస వేతనాలు నోచుకోక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. చిత్తూరు జిల్లాలో గతంలో చెరకు పండిస్తున్న రైతాంగం పాలకుల విధానాలు వలన ఉన్న షుగర్ ఫ్యాక్టరీలు మూతపడడంతో రైతులు నష్టపోయారు. దీంతో జిల్లాలోని రైతులందరూ మామిడి తోటలు పెంచి జీవన ఉపాధి పొందుతున్న పరిస్థితి ఉంది. అయితే గత ఐదు ఆరు సంవత్సరాలుగా మామిడి రైతులు కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారు. గిట్టుబాటు ధరలు లేవు. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో పంటను అక్కడే వదిలేస్తున్నారు. అప్పులు చేసే మందులు కొట్టి పెట్టిన పెట్టుబడి రాక తట్టుకోలేని రైతాంగం మామిడి చెట్లను తొలగించే పరిస్థితికి వచ్చారు ఆదుకోవడానికి మామిడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వమే గుజ్జు పరిశ్రమ ఏర్పాటు చేసి ఆదుకోవాలని అన్నారు. టమోటా రైతులు కూడా ఇదే పరిస్థితికి కొనసాగుతున్నది. సంబంధిత పంటలకు అనుగుణంగా సంబంధిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే పంట కొనుగోలు చేసి రైతన్న ఆదుకోవాలి అదేవిధంగా పాడి పరిశ్రమ విస్తరించి ఉంది ప్రైవేటు డెయిరీలు పాడి రైతులను రకరకాల పద్ధతుల్లో దోచుకుంటున్నారు. వీరికి కూడా గిట్టుబాటు ధర కల్పించాలి డైరీలోనూ క్వారీల్లోనూ గార్మెంట్లలో పనిచేస్తున్న దాదాపు 25,000 మంది కార్మికులకు కార్మిక చట్టాలు వర్తించకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు.

నగిరి ప్రాంతంలో వేలాదిమంది పవర్ లూం కార్మికులు కూలిరేట్లు కోసం గతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా అధికార యంత్రాంగం కూల్ రేట్లు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణం. జిల్లా సమగ్ర అభివృద్ధి కావాలంటే విద్య వైద్యం, కూడు గూడు, తో పాటు ఇతర అన్ని సౌకర్యాలు ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పుడే జిల్లా అభివృద్ధికి దోహదతమవుతుంది. రాజకీయ లబ్ధి కోసం ఒక ప్రాంతంలో అభివృద్ధి చేసి మరో ప్రాంతంలో అభివృద్ధి చేయకపోవడం కాదు అన్ని నియోజకవర్గాలకు సమానంగా నిధులు కేటాయించి జిల్లా ప్రజానీకానాదుకోవాలి అలాగే పుంగనూరు ప్రాంతంలో పదివేల మంది చింతపండు కార్మికులు ఉన్నారని వారికి సరిపడే కూలి ఏర్పాటు చేయాలి.

- వాడ గంగరాజు
సిపిఎం జిల్లా కన్వీనర్

పోరాట ఫలితం... మినీలు మెయిన్‌లుగా...

చిత్తూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మాతా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మినీ అంగన్‌వాడీలు మెయిన్ అంగన్‌వాడీలుగా మారనున్నారు. సుదీర్ఘకాలం అంగన్వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ అంగన్వాడీ సెంటర్లు మార్చాలంటూ సుదీర్ఘకాలం పోరాటన్ని సాగించింది. మినీ అంగన్వాడీలను ఏకం చేసి జిల్లా కలెక్టరేట్ల ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టింది. పోరాడి మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ సెంటర్లు మార్పు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయాల్సి వచ్చింది.

చిత్తూరు జిల్లాలోని 31 మండలాల్లో మిని, మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు 2,420 ఉన్నాయి. ఇందులో మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు 1,795 కాగా మినీ అంగన్వాడీ కేంద్రాలు 625 ఉన్నాయి. తక్కువ సంఖ్యలో 0-5 సంవత్సరాల లోపు పిల్లలు, గర్భవతులు, బాలింతలు ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వం మినీ అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మిని అంగన్వాడీ కేంద్రాల్లో మిని అంగన్వాడీ కార్యకర్త అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. మెయిన్ అంగన్వాడీ కేంద్రాల్లో ఇక్కడ సహాయకులుఉండరు. వీరికి నెలకు మైయిన్ అంగన్వాడీ కేంద్రాల్లో పని చేసే సహాయకులకు ఇచ్చే నెలసరి జీతం మాత్రమే మిని అంగన్వాడీ కార్యకర్తలు ఇస్తున్నారు. మిని, మెయిన్ అంగన్వాడీలకు సమాన వేతనం ఇవ్వాలంటూ సిఐటియు అనుబంధ సంఘం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పోరాట ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా 4,687 మిని సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మారనున్నాయి.

చిత్తూరు జిల్లాలో కూడా 400కు పైగా మిని సెంటర్లు మెయిన్ సెంటర్లు మారనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇప్పటి వరకు మిని అంగన్వాడీలు నెలకు రూ.7 వేలు జీతం పొందుతున్న వర్కర్లు మెయిన్ సెంటర్లుగా మార్చాక ఆ అంగన్వాడీ కేంద్రాలకు సహాయకుల నియామకంతో పాటు నెలకు రూ. 11,500 జీతం పొందనున్నారు. పిల్లల సంఖ్య తక్కువ ఉన్న మినీ కేంద్రాలను సమీపంలోని మెయిన్ అంగన్వాడీ కేంద్రంలో విలీనం చేస్తారు. మిని సెంటర్ల పనిచేసే అంగన్వాడీ కార్యకర్త 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

పోరాట విజయం

మిని అంగన్వాడీ సెంటర్లను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు మార్చాలంటూ సుదీర్ఘకాలం పాటు చేసిన పోరాటం ఫలితంగా ప్రభుత్వం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు మారుస్తూ జీవో విడుదల చేయడం సమైక్యంగా అంగన్వాడీలు సాగించిన సుదీర్ఘ పోరాట ఫలితమే.. సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనాలు సాధించేందుకు పోరాటాలను ఉధృతం చేయాలి.

అంగన్వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్
జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లలిత, షకీల

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

45వ వార్షికోత్సవం

ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా
ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు

Dr. ANIL KUMAR NAIK
M.B.B.S
MEDICAL OFFICER

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
యాదమరి మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....

Samagra Shiksha

ప్రగతి బాటలో సమగ్ర శిక్షా, జిల్లా విద్యా శాఖ, చిత్తూరు జిల్లా

- మన బడి - మన భవిష్యత్తు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ మౌలిక వసతుల కల్పన.
- మోడల్ ప్రైమరీ స్కూల్ ల ద్వారా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు భావనతో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ.
- అనాథ, నిరుపేద, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ బాలికల కోసం 8 కే.జి. బి. వి ల ద్వారా 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అత్యుత్తమ ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన మరియు ఉచిత వసతి భోజన సౌకర్యాలు.
- అన్ని హంగులు కలిగినయున్న పియంఎస్‌హెచ్‌ఆర్‌ఐ స్కూల్‌ల ద్వారా అత్యుత్తమ బోధన
- తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డకు సంవత్సరానికి రూ.15000/-లు చేయూత.
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కొరకు ప్రతి మండల కేంద్రంలో భవితా కేంద్రాల ద్వారా ప్రత్యేక విద్యా ఫిజియోథెరపి సేవలు అందించడం, సహాయక ఉపకరణాలు అందించడం ఏర్పాటు చేయడమైనది.
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే అర్హత గల విద్యార్థులకు రవాణా భత్యం కలదు.
- సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా 1, 44,400 మంది విద్యార్థులకు కుట్టికూలితో సహా మూడు జతల
- యూనిఫామ్‌లు, స్కూల్ బ్యాగ్, జత షూ, రెండు జతల షాక్స్‌లు, బెల్టు, నోటుపుస్తకాలు, పాఠపుస్తకాలు, వర్కుబుక్స్, మరియు డిక్షనరీ (పిక్టోరియల్ మరియు ఆక్స్‌ఫర్డ్) ఉచితంగా అందిచబడుతున్నవి.
- విశాలమైన తరగతి గదులలో ఆహ్లాదకర వాతావరణంలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో ఉత్తమ బోధన.

45వ వార్షికోత్సవం

తెలుగు పత్రికారంగంలో
ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ మదిపట్ల వెంకట రమణ
అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్
సమగ్ర శిక్షా, చిత్తూరు

శ్రీ బి. వరలక్ష్మి
జిల్లా విద్యాశాఖాధికారిణి,
చిత్తూరు

శ్రీ సుమిత్ కుమార్, ఐ.ఏ.యస్.,
జిల్లా కలెక్టర్ మరియు చైర్‌పర్సన్,
చిత్తూరు.

ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

45 వార్షికోత్సవం

తెలుగు పత్రికారంగంలో
ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఈశ్వరయ్య, ఎస్.ఐ
యాదమరి మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....

45 వార్షికోత్సవం

విద్యుత్ వినియోగదారులు పాటించాల్సిన భద్రతా సూచనలు

- వినియోగదారులు వారి ఆవరణలోని అంతర్గత వైరింగుకు ఉపయోగించే విద్యుత్ వైర్లు, స్విచ్‌లు, బోర్డర్లు మరియు పరికారాలను నాణ్యత కలిగిన వాటిని ఉపయోగించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చు.
- విద్యుత్ వియోగదారులు ఇంటిలోని స్విచ్ బోర్డులను భద్రతా ప్రమాణాలను పాటిస్తూ తగినంత ఎత్తులో అమర్చుకోవలెను.
- విద్యుత్ సర్వీస్ కొరకు వినియోగించే సర్వీస్ వైరు నాణ్యమైన మరియు లోడుకు అనుగుణంగా తగు కెపాసిటీ వాడినట్టయితే విద్యుత్ సరఫరాలో అంతరాయాలను ఓల్టేజ్ హెచ్చుతగ్గులను నివారించవచ్చు.
- ప్రతి ఇంటి విద్యుత్ సర్వీసుకు మరియు ఇంటిలో ఉపయోగించే పరికరాలకు తప్పనిసరిగా ఎర్త్‌పైపు ద్వారా ఎర్తింగును ఏర్పాటు చేసి ప్రమాదాను అరికట్టవచ్చు.
- వర్షం పడుతున్నప్పడు విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు (సపోర్టు వైర్లు) ముట్టుకోవరాదు.
- ఇల్లు, ఇతర నిర్మాణాలు జరుగుచున్నప్పడు దగ్గరలో విద్యుత్ లైన్లు , విద్యుత్ స్తంభాలు ఉన్నచో విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేసి విద్యుత్ సంస్థ ప్రామాణిక నిబంధనల ప్రకారం తగిన దూరం పాటించి నిర్మాణాలను చేపట్టవలెను.
- తడి చేతులతో, తడి కాళ్లతో ఉన్నప్పడు స్విచ్చ్‌లను వేయరాదు.
- ఇళ్ల డాబాలపైన బట్టలు ఆరవేయునప్పడు మరియు ఇళ్ల నిర్మానము జరుగుచున్నప్పడు ఇళ్లపైన/ సమీపాన విద్యుత్ లైన్లు ఉన్నచో విద్యుత్ నిబంధనల ప్రకారం తగినంత దూరం పాటించవలెను.
- వీధి దీపాలకు సంబంధించిన ఫీజు వైర్ల మరమత్తులకు లైను క్లియర్ తీసుకుంటే తప్ప పాడైన స్విచ్చ్‌లు, బల్బులు మార్చుట మొదలగు వాటిని అనుమతించిన సిబ్బంది మాత్రమే చేయవలెను. మరి ఏ ఇతర వ్యక్తులు చేయరాదు.
- ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగినట్లు గమనించిన యెడల ఏ వ్యక్తిని గాని, విద్యుత్ పరికరాన్ని గాని నేరుగా తాకరాదు. వెంటనే దగ్గరలోని విద్యుత్ అధికారి/ సిబ్బందికి తెలియపరచవలెను.

విద్యుత్ శాఖ సబ్ డివిజన్, ఎ.డి.ఇ
సబ్ డివిజన్, పైపల్లి

ఎ.ఇ, తవణంపల్లి అర్బన్
ఎ.ఇ, తవణంపల్లి రూరల్

ఎ.ఇ,ఐరాల అర్బన్
ఎ.ఇ, ఐరాల రూరల్

ప్రకాశం విద్యాలయ

PRAKASAM VIDYALAYA
ESTD :1979
LEARN AND SHINE

Sri T.N. Sampath,
M.A., B.Com., B.Ed., LL.B.,
Founder

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎల్.కె.జి. నుండి 10వ తరగతి వరకు (ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ఇంగ్లీషు మీడియం స్కూల్)

సి.సి.యస్. కాలనీ, 75 దొడ్డిపల్లె, మురుకంబట్టు, చిత్తూరు

విద్యా.సేవలో 47 సంవత్సరాలు పూర్తి చేసుకొని గ్రామీణ ప్రాంత
సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ అత్యుత్తమ,
రాష్ట్రస్థాయి గ్రేడింగులతో ఉత్తమ బోధనాపద్ధతులతో అనుభవజ్ఞులైన
ఉపాధ్యాయ బృందంతో ఉన్నత క్రమశిక్షణతో విజయపథంలో ప్రకాశిస్తున్న
మన సంస్థ 'ప్రకాశం విద్యాలయ'

వాహన సౌకర్యం కలదు

Sri T.S. Sandeeep, M.Tech., B.Ed.,
Correspondent, Cell: 9963827071, 9989476827, 9441573430

2025 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన మా విద్యార్థులు



ఉత్తమ విద్యకు కేరాఫ్ 'విజేత'

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: విజేత పాఠశాలలోనే మీ పిల్లలు విజయం సాధిస్తారని పాఠశాల ఛైర్మన్ జయచంద్ర కరస్పాండెంట్ గజేంద్ర తెలిపారు. మండల కేంద్రంలో దశాబ్ద కాలం పాటు విద్యార్థులకు విజేత ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉన్నత విలువతో కూడిన విద్యను అందిస్తోంది. పాఠశాలలో అనుభవం, అంకితభావం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారిని ఉజ్వల భవిష్యత్ తోడ్పడుతున్నామని తెలిపారు. పాఠశాలలో ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఆరోజు జరిగిన అంశాలపై చదివించి రోజు పరీక్షా విధానంలో జరుపుతున్నామన్నారు. ఆ ఘనతే గత మూడు సంవత్సరాలుగా మండల మొదటి స్థానానికి దోహదపడిందని తెలిపారు. పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్, కరాటే, యోగా, క్రీడల పట్ల తర్ఫీదు ఇచ్చేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులు ఉన్నారని, పాఠశాలలో విద్యార్థులకు శుద్ధి తాగునీరు అందించి వారి ఆరోగ్యానికి సహకరిస్తున్నామని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కలదని చెప్పారు. మీ పిల్లలను విజేతలో చేర్పించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా సహకరించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.









ఇంపుగా మధ్యాహ్న భోజనం..

స్థానిక రుచులకు ప్రాధాన్యం

మధ్యాహ్న భోజనం మరింత ఇంపుగా మారింది.. మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊరటనిచ్చేలా ధరలు పెంచిన విషయం తెలిసిందే దీని ద్వారా ఒక్కో విద్యార్థికి సగటున అదనంగా రూపాయి వరకు చెల్లిస్తున్నారు. తద్వారా జిల్లాలో వందల మంది వర్కర్లకు మేలు జరుగుతుండగా.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుంది.

ప్రజాశక్తి- పూతలపట్టు

పూతలపట్టు నియోజకవర్గంలో మొత్తం 380 ప్రభుత్వ పాఠశాలలో ఉండగా ఇందులో సుమారు 22,700వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వమే బియ్యం సరఫరా చేస్తుండగా మిగిలిన కందిపప్పు, కూరగాయలు, గ్యాస్, నూనె తదితర వాటిని భోజన తయారీదారులే కొనుగోలు చేసి వంట చేస్తుంటారు. ఇందుకుగాను ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థికి ఒక్కొక్కరికి రూ 5.45 ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాలల్లో చదివే విద్యార్థికి రూ.817లు ఇస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కూరగాయలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు అధికంగా ఉన్నాయి. దీంతో భోజన తయారీదారులు ఈ ధరలతో వంట చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమలు చేస్తున్న ధరలకు రూపాయి అదనంగా పెంచారు. ఇందులో 60 శాతం కేంద్రం మిగిలిన 40శాతం రాష్ట్రం ప్రభుత్వం భరిస్తోంది. ప్రస్తుత పరిస్థితిలో ధరల పెంపు భోజన తయారీ నిర్వాహకులకు కచ్చితంగా ఊతమిస్తోంది.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం..

ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందుతుంది. చాలావరకు విద్యార్థులు పాఠశాలల్లోనే భోజనం చేస్తున్నారు. గతంలో కొంతమంది విద్యార్థులు పాఠశాలల్లో భోజనం చేయలేక ఇండ్ల నుంచి క్యారీలు తెచ్చుకునేవారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి ప్రభుత్వ పాఠశాలలో కనిపించడం లేదు. స్థానిక రుచులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వంట నిర్వాహకులు చెబుతున్నారు.

విద్యార్థుల రుచులకు అనుగుణంగా..

- మధు, పూతలపట్టు ఎంఈఓ

విద్యార్థులు భోజన సమయంలో వారి రుచులకు అనుగుణంగా భోజనాలు తయారు చేస్తున్నారు. దీంతో విద్యార్థులు కూడా ఇష్టంగా భుజిస్తున్నారు. ప్రస్తుతం అందరూ పాఠశాలల్లోనే భోజనం చేస్తున్నారు.

నిస్వార్థ సేవకు పురస్కారం



ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్

నేటి సమాజంలో ఏదోఒక ప్రతిఫలాన్ని ఆశించి సేవలు చేసే వారిని చూస్తుంటాము.. అయితే ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తాను చేసే సేవను గుర్తించి తనలా మరో పది మంది సేవా చేయాలనే ఆలోచనలో నిస్వార్థం చేసే అరుదైన వ్యక్తుల్లో ఒక్కరు చిత్తూరు నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్, చిత్తూరు టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ **పి.పార్థసారథి నాయుడు**....

చిత్తూరు, పరిసర ప్రాంతాల్లో నిస్వార్థ సేవకుడు అంటే మొదట గుర్తొచేది పార్థసారథి నాయుడే అంటే అతిశయోక్తి కాదు. అంతగా ప్రజలకు గుర్తుండేలా ఆయన ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ప్రతి రోజూ పత్రికల్లో తమ కష్టాన్ని చెప్పుకొనేవారి వద్దకు స్వయం తానే వెళ్ళి అపన్నహస్తం అందించాడు. వర్షాకాలంలో రోడ్లు పక్కన చలికి వణికిపోయే వారికి దుప్పట్లు పంపిణీ, పేదల పిల్లలకు విద్యాసామగ్రి పంపిణీ, అన్నదానం, ఏటా వేసవి కాలంలో మజ్జిగ పంపిణీ మరుగున పడిపోతున్న గ్రామీణ కళాకారులకు ప్రోత్సహం ఇలా చెప్పుకుంటూ పోతే నాయుడుగారి సేవలు అనేకం.. మనసున్న మనిషిగా చేతిలో చల్లిగవ్వ లేక వైద్యం కోసం అల్లడే వారి తానున్నానంటూ ఆదుకొనే గుణం ఆయనది..

ఆయనొక్కటే చెబుతారు.. ఎంత సంపాదించినా కొంత సాయం చేస్తే అంతకు మించిన సంతృప్తి లేదని.. తన సంపాదనలో కొంత భాగం పేదల కోసం ఖర్చు చేయాలనే లక్ష్యంతో దాదాపు 20 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెబుతారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన కుటుంబ సభ్యులు అభ్యతరం చెప్పకుండా సహకరించడం తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని చెప్పారు. పార్థసారథి నాయుడు సేవలకు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డుకు ఎంపిక చేసింది. 79 స్వతంత్ర వేడుకలను పురస్కరించుకొని గుంటూరులో నిర్వహించి స్వతంత్ర వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నజీర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఇంతకు మించిన గౌవరం ఏముంటుంది. ఎంతో కాలంగా నిస్వార్థంగా అడిగిన వారికి లేదు అనకుండా వివిధ రకాలుగా ఆదుకున్న పార్థసారథి నాయుడుకు దక్కిన అరుదైన గౌరవం.

దక్షిణ కాశిగా.. మొగిలీశ్వరాలయం

ప్రజాశక్తి- బంగారుపాల్యం

ప్రముఖ శైవ క్షేత్రాల్లో మొగిలీశ్వరాలయం ఒకటి. మొగిలీశ్వరాలయంకు దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన దేవాలయం. చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం పలమనేరు మధ్యలో మొగిలి గ్రామంలో స్వయంభుగా వెలసియున్న శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయం పురాతన ఆలయంలో ఒకటి. ఈ ఆలయానికి అనుసంధానంగా త్రిశూల తీర్థం, మిర్యాల వర్తకల కథలు, దేవరకొండ, విభూది కొండ, సిద్ధి పొందిన తాత నారాయణ దాసు కథలు ఉన్నాయి.

శివాలయానికి దక్షిణ భాగంలో గల కోనేరుకు త్రిశూల తీర్థమని పేరు ఉంది. ఈ పుష్కరణకి పావన తీర్థం, పంచ బుగ్గల తీర్థం పంచలింగాల తీర్థాలను పేర్లతో ప్రకృతి సిద్ధమైన నీటితో కోనేరుకు మొగిలేరు బుగ్గ దేవరకొండ పాయ కనికలగట్ట చిత్రావతి బుగ్గపాయల ద్వారా నీరు కోనేరుకు చేరుతుంది. ద్వాపర యుగంలో ఏర్పడిన కరువుకు ప్రజలు కృష్ణుని ప్రార్థించగా కృష్ణుడు మొగిలీశ్వర స్వామిని ప్రార్థించారు. మొగిలీశ్వర స్వామి ప్రత్యక్షం మై త్రిశూలంతో పొడవుగా అచ్చట అంతరహేయంగా ఉన్న సరస్వతీ నది బుగ్గె పైకి పొంగి ఈ పుష్కరిని ఏర్పడిందని ఇతిహాసం.

అదేవిధంగా మొగలికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల కౌండిన్య అరణ్యంలో ఉన్న దేవరకొండ పూర్వం శివపార్వతులు కళ్యాణం కైలాసంలో జరుపుతుండగా చూడడానికి సమస్త దేవతలు అక్కడికి చేరారు. ఆ భారంతో భూమి కంపించ సాగింది. ఆ ఉపద్రవాలను ఆపుటకు పరమేశ్వరుడు ఆగస్త్యుని పంపాడు. ఆయన దక్షిణ పదం తిరుగుతూ దేవరకొండకు రాగా భూమి కంపించుట ఆగిందట. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం పూర్తయింది. వివాహం చూడలేకపోతున్నానని దుఖించడం చూసిన శివపార్వతులు కొండపై ప్రత్యక్షమయ్యారంట. అది మొదలు ఈ కొండపై వెలసి ఉన్నారని ప్రతి కార్తీక పౌర్ణమి మొగిలిని దర్శించి విభూది రుద్రాక్షలు ధరించి కొండపై దీపం పెట్టి ఇచ్చట శివుని ఆరాధించిన వారికి సకల సౌకర్యం కలుగునని భక్తుల నమ్మకం.

విభూది కొండ పూర్వం దేవతలందరూ కలిసి పౌద్రాకం యాగం చేశారట. ఆ యాగం కొన్ని సంవత్సరాలు జరిగింది. ఈ యజ్ఞమున వేల్చిన ద్రవంతో ఏర్పడిన బూడిద ఒక కొండైంది. ఈ రాసినే విభూది కొండ అంటారు. ఆనాటి నుండి నేటి వరకు శివపూజకు అర్చకులు ఆ విభూదిని వినియోగిస్తున్నారు.

మిరియాలు వర్తకుల కథలు

పూర్వం మొగిలి మజిలీగా ఉండేది. తమిళనాడు నుండి మిర్యాల వ్యాపారం చేసే వర్తకులు, గ్రామాలు తిరుగుతూ మొగిలిలో రాత్రి విడిది చేసేవారు. ఒక రోజు మొగిలీశ్వరుడు వారిని పరీక్షించేందుకు తనకు తలనొప్పిగా ఉంది. మిరియాలు కొన్ని ఇచ్చి తలనొప్పి పట్టు వేసుకుంటామని వారిని అడగగా వారు అయ్యో ఇది మిరియాలు కావు జొన్నలు అని స్వామివారికి అబద్ధం చెప్పారు. తరువాత కర్నూలు చేరి అక్కడ మిర్యాలను అమ్మడానికి మూటలను విప్పగా అవి జొన్నలుగా ఉన్న స్థానికులు వ్యాపారులపై కోపగించుకున్నారు. వర్తకులు మొగిలి విషయం.. గుర్తుకురాగా చంపలేసుకుని జరిగిన దానికి పశ్చాత్తాపం చెంది తిరిగి మిరియాలుగా మార్చి స్వామి కట్టిస్తామని మొక్కుకొన్నారట. అప్పుడు మిరియాలుగా మారినవి వారికి కోవెల వచ్చిన లాభంలో వ్యాపారుల మాట మరిచారు. డబ్బు, వస్తువులు మోసుకొస్తున్న వృషభం తప్పిపోయింది. అది నేరుగా మొగిలీశ్వర స్వామి సన్నిధి చేరిందట. వ్యాపారులు దానిని అక్కడ కనుక్కొని ఆపై గర్భగుడిని కట్టించారని స్థల పురాణం చెబుతుంది.

సిద్ధి పొందిన తాత నారాయణస్వామి

కైవారం నుండి గాజుల వ్యాపారం నారాయణ దాసు ఈ ప్రాంతంలో వ్యాపారం చేసేవారు. అతను విడిది చేసేవాడు. మొగిలి కణం ఒక గుంట వద్ద నిలిపి ధ్యానంలో నిమఘ్నమయ్యాడు. స్వామి దర్శనం ఇచ్చి ఒక్క బేనాసరాయి నిచ్చారట. తాత దానిని నోట్లో వేసుకోగా అది కరిగిపోయింది. స్వామి దయతో దాసు సిద్ధిని పొందారు. వారు గొప్ప కవిగా భవిష్యత్తు జ్ఞానం పొంది కొన్ని గ్రంథాలు రచించారు. ఈ క్షేత్రానికి హరిహర క్షేత్రం అని బిరుదు కలదు. మొగిలిలో కార్తీకమాసంలో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

ఖరీఫ్ కరువు రాయితీలపై అన్నదాతల ఆశలు

- నివేదికలతో సరి.. నష్టపరిహారం ఏది..?
- కరువు మండలాల్లో రైతుల ఎదురుచూపు
- 16 మండలాల్లో 9068.88 ఎకరాలు
- అంచనా వ్యయం రూ.1542 లక్షలు

ప్రజాశక్తి - చిత్తూరు (యాదమరి):ఖరీఫ్ పంట నష్ట పరిహారంపై జిల్లాలోని కరువు మండలాల రైతులు పంట నష్టపరిహారం కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంట పై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుల సంతోషం అడియాసలైంది. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడకపోవడంతో కనీసం ఖర్చుపెట్టిన దిగుబడి కూడా రైతుల చేతికి అందలేదు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు జిల్లాలోని 31 మండలాల్లో 16 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. గత సంవత్సరంలో ఖరీఫ్ పంట వేసి నష్టపోయిన రైతుల జాబితాను వ్యవసాయ శాఖ అధికారుల సేకరించారు. జిల్లాలో 16 మండలాల్లో 24342 మంది రైతులను గుర్తించారు. 9068.88 ఎకరాల్లో పంట నష్టం వాటిలిందని వ్యవసాయ అధికారులు గుర్తించారు. జిల్లా వ్యవసాయ అధికారులు 1542 లక్షల రూపాయలు నష్టపరిహారం అంచను తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలు నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు ఎలాంటి నిధులను మంజూరు చేయలేదు.

వేరుశనగలు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు..
చిట్టిబాబు, యాదమరి మండలం

గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంట వేశాం. వేరుశెనగ పంట విత్తేందుకు, పొలం దున్నకము, విత్తుట పొలంలో కలుపు తీయడం వేరుశనగను ఒబ్బిడి చేయటం ఇవన్నీ కలుపుకుంటే ఎకరాకు 25 వేల రూపాయలు ఖర్చయింది. గత సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడకపోవడంతో వేరుశనగ పంట చేతికందలేదు. ఎకరాకు 15 మూటలు రావలసిన వేరుసెనగ కేవలం మూడు మూటలు మాత్రమే వచ్చింది. పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు దీంతో తీవ్రంగా నష్టపోయాం.

ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి..
తంగమణి, కోనాపల్లి గ్రామం

వేరుశనగ పంటలో ప్రత్యామ్నాయ పంటగా వేసిన కంది పంట చేతికొస్తుందని ఆశించాం. వర్షాల వల్ల పొలాల్లో కంది గింజలన్నీ పుచ్చులుగా మారాయి. ఇటు వేరుశనగ కిందకు పంట కూడా చేతికి రాకుండా నష్టపోయాం. వేసేందుకు 20 వేలు అప్పు ఖర్చు పెట్టాం, ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

కరువు అంచనా నివేదికలు ప్రభుత్వం పంపించాం..
జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

కరువు అంచనా నివేదికలను ప్రభుత్వం దృష్టికి పంపించాం. నష్టపరిహారం వచ్చిన వెంటనే రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటాం.

యాదమరి ఉపాధి కార్యాలయంలో సిబ్బంది వెట్టి చాకిరి

- ఇద్దరు చేయాల్సిన పని ఒకరి తోనే
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - యాదమరి :యదమరి మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఇద్దరు ముగ్గురు చేసే పని ఒకరి ద్వారానే పనులు చేయిస్తున్నారు. చిత్తూరు ఉపాధి హామీ క్లస్టర్ పరిధిలో ఆరు మండలాలున్నాయి. అందులో యాదమరి, గుడిపాల, తవణంపల్లి, జీడి నెల్లూరు, పాలసముద్రం, చిత్తూరు, పెనుమురు, మండలాలు ఉన్నాయి. ప్రతి మండలంలో ఇద్దరు సీఓలు, నిర్వహిస్తున్నారు. గుడిపాల, జీడీ నెల్లూరు, యదమరి మండలంలో మాత్రం , కంప్యూటర్ ఆపరేటర్ ఇద్దరు ఉండాల్సిన చోట ఒకరే మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.

పనుల ఒత్తిడిలో ఉపాధి సిబ్బందిని పట్టించుకోని అధికారులు

నూతనంగా వచ్చిన ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో గోకులం షెడ్లు, ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్లు, 25-26 సంవత్సరానికి ఉపాధి ప్రణాళికలు, ఎస్టిమేషన్స్, ఎం బుక్ రికార్డ్స్, పనుల తనిఖీలు కొలతలు, ఇలాంటి పనులన్నీ మండల మొత్తం ఒక టీఏతో సాధ్యమవుతుందా..? అలాగే మండలంలోని 26 పంచాయతీల్లో పే ఆర్డర్స్, వర్క్ ఫైల్స్ ,ఎస్టిమేషన్స్ , వర్క్ ఫైల్స్, మాస్టర్ జనరేట్ చేయడం, పై స్థాయి అధికారులు కావలసిన రిపోర్ట్స్, ప్రస్తుతం 2019 లో జరిగిన ఉపాధి హామీ విత్ హెల్డ్ పేమెంట్ స్ జనరేట్ చేయడం వంటి పనులు ఉండడంతో సిఓలపై పని ఒత్తిడి పెరుగుతున్నది. కొన్ని మండలాల్లో ఒకే కంప్యూటర్ ఆపరేటర్ చేయాల్సి ఉంది.

ఒక్కరే అన్ని పనులు చేసేది ఎలా..?

రైతుల వ్యక్తిగత పనుల సంబంధించి వారి పొలాల్లో గుర్తించిన పనులకు అంచనాలు తయారు చేయడంలో మండలంలో సిబ్బంది వెనుకబడి ఉన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో పనుల ప్రణాళికలు అంచనాలు తయారు చేయాల్సింది. టెక్నికల్ అసిస్టెంట్ మండల మొత్తం తిరిగి రోజువారి పనులు చేయడంలోనే సరిపోతా ఉంది. ఉపాధి హామీ కార్యాలయంలో రైతులు తీసుకువచ్చి ఇచ్చిన దరఖాస్తులు అలానే పెండింగ్లో ఉన్నాయి. రైతులు వ్యక్తిగత పనులకు మండలంలో సిబ్బంది కొరతతో అంచనాలు తయారు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం ఎదుర్కొంటున్నది. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి మండలానికి టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ను ఏర్పాటు చేసినట్లయితే ఉపాధి పనులు ముందుకు సాగే అవకాశం ఉంది

ఉపాధిలో కార్యాలయం నిర్వహణ కష్టమే...?

మండలంలోని ఉపాధి పథకంలో అడ్మినిక్ కాస్ట్లో జీతాలు, ఆఫీస్ ఫైల్ మెయింటెనెన్స్, స్టేషనరీ, ప్రింటింగ్, ఎలక్ట్రిసిటీ, వాటర్ ఆడిటింగ్, గౌరవ వేతనం, కార్యాలయం నిర్వహణ ఖర్చులు అడ్మిన్ కాస్ట్ లో నుండే ఖర్చు పెట్టాల్సి ఉంది. ఆరు శాతం మించకూడదు. అయితే యాదమరి మండల అడ్మిన్ కాస్ట్ ద్వారా వేరే మండలంలో విధులు నిర్వహించే ఏపీ డి టి ఏ జీతాలు ఈ మండలం నుండి ఇస్తుండడంతో కార్యాలయ నిర్వహణ నిధుల కొరతతో కష్టంగా మారుతుంది. వేరేచోట విధి నిర్వహణ సిబ్బందికి ఆ మండలాల్లోని జీతాలు చెల్లించకుండా యదమరిలో చెల్లించేందువల్ల ఆఫీసు నిర్వహణకు నిధుల కొరత ఏర్పడే అవకాశం ఉంది. ఇలా ఏర్పడితే సిబ్బంది జీతాలు ఇచ్చేందుకు నిధుల కొరత ఏర్పడుతుంది. అధికారులు స్పందించి డైవర్షన్ ఆర్డర్స్ కింద పని చేసే వారికి ఆ మండల పరిధిలో జీతాలు పొందే విధంగా అధికారులు చూడాలి.

సిబ్బంది కొరత అయితే మాకేం..

మండలంలో ఉపాధి కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్న యాదమరి మండల అభివృద్ధి అధికారి, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తమకేమి సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు. ఉపాధి పనుల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ప్రభుత్వం ఉన్నత ఆశయంతో పనులు చేపడుతుంటే ఉపాధి కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్న జిల్లా స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించడంలో యదమరి అధికారులు తమకేమీ అన్నట్టు మిన్నుకుండుతున్నారు.

పరశురామేశ్వరుడి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి-ఏర్పేడు: గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి వారి దర్శనానికి సోషల్ వెల్ఫేర్ కమిషనర్ లావణ్య వాణి, డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు, సుప్రీంకోర్టు జస్టిస్ సంజయ్ కుర్ల విచ్చేశారు. వీరికి ఆలయ మర్యాదలతో ఈఓ కే.రామచంద్రారెడ్డి దర్శన ఏర్పాట్లు చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ విక్రమ్ కుమార్ రెడ్డి, తిరుపతి ప్రోటోకాల్ జడ్జి, సూపర్డెంట్, ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు, ఆలయ అర్చకులు యోగేంద్ర పవన్ కుమార్ శర్మ సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ కమిషనర్ లావణ్య వాణి



డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు

సుప్రీంకోర్టు జస్టిస్ సంజయ్ కుర్ల

జాబ్ కార్డు ఉన్న అందరికీ ఉపాధి

ప్రజాశక్తి - యదమరి : జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించబడుతుందని యదమరి అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యారాణి తెలిపారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ప్రజాశక్తికి వివరించారు. ఆమె మాటల్లో మండలంలో ఉపాధి హామీ పథకం కింద 26 గ్రామ్ పంచాయతీల్లో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. మండలంలో 752 జాబ్ కార్డులు ఉన్నాయి. అందులో 1 500 మంది రోజువారి ఉపాధి పనులకు హాజరవుతున్నారు. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి యాదమరి మండలానికి 1,55 వేల పని దినాలు ప్రభుత్వం కల్పించడం జరిగింది. ఇప్పటివరకు మండలం పరిధిలో 81 వేల పని దినాలు పూర్తి చేయడం జరిగింది. మండల పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో 20025 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టినాము. అందులో ఇప్పటికే 200 ఎకరాలు పైగా మొక్కలు నాటడం జరిగింది. రైతుల వ్యవసాయ పొలాల్లో సేద్యపు కుంటలు 212 మంజూరు అయితే ఇందులో 70 కుంటలు పనులు పూర్తి చేయడం జరిగింది. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ పనులు కల్పిస్తూ తద్వారా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని వీటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం కింద గ్రామాల్లో కమ్యూనిట్స్ ల్యాండ్స్ నందు, నీటి నిల్వకుంటలు, క్యాటిల్ ఫండ్స్, పశువులు నీళ్ల తాగే కుంటలు, గుట్టల్లో కందకాలు, గ్రామీణ ప్రాంత రహదారులు చెట్ల పెంపకం, ఫీడర్ చానల్స్, సప్లై

అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యారాణి

చానల్స్, ఫారం ఫండ్స్, బండ్ ప్లాంటేషన్, మామి డి చెట్ల చుట్టూ కందకాలు, మొద లైన పనులు చేపట్టుకోవచ్చని రైతులకు సూచిం చారు. గ్రామాల్లో ఉపాధి కూలీలకు ప్రతి శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ఉపాధి పనుల గుర్తించి పనులు చేసే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నాం. ఉపాధి పథకం కింద సన్న చిన్నకారు రైతులకు ఐదు ఎకరాల లోపల ఉన్నవారికి మామిడి చెట్ల పెంపకం సీతాఫలం, అల్లినేరేడు, డ్రాగన్ ఫ్రూట్స్, జామ, ఉసిరి, మునగ, కొబ్బరి చెట్ల పెంపకం రైతులు పెంచుకోవచ్చు. మునగ పంటను పెంచేందుకు రైతులకు రూపాయలు 50,000 ఎకరాకు లక్ష రూపాయలు మంజూరు చేస్తుంది. ఉపాధి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వీలుంటుంది. ఉపాధి పథకం కింద వ్యవసాయ రైతులకు కావలసిన పనులు కావలసినవారు ఉపాధి కార్యాలయంలో సంప్రదించవచ్చును తెలిపారు.

చవితి ఉత్సవాల్లో విద్వేషాలు వద్దు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:త్వరలో జరుపుకోనున్న వినాయక చవితి ఉత్సవాలను భక్తి, శ్రద్దల నడుమ నిర్వహించుకోవాలని టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి సూచించారు. గురువారం ఆయన పట్టణంలో వీఎంపల్లిలో పర్యటించి యువకులకు ఉత్సవాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టి ఘర్షణలకు దిగితే జైలుకు పంపుతామని హెచ్చరించారు.

64వ రోజూ నిరసన దీక్షలు

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్:రామారావుని బదిలీ చేయాలని, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 64వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ రామారావుపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి చేతివృత్తులే భరోసా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:మహిళల ఆర్థిక ఎదుగుదలకు చేతివృత్తిలే అతిపెద్ద భరోసా అని జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ డాక్టర్ ఎం మోహన్ అన్నారు. పానగల్లోని రాస్ మహిళా వాణి కార్యాలయంలో గురువారం ఉచిత బ్యూటీషియన్ కోర్స్ ప్రారంభించారు. జెఎస్ఎస్ ద్వారా ప్రతి సంవత్సరం 90 బ్యాచులకు వృత్తి శిక్షణలను ఉచితముగా అందించి, కేంద్ర ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణా సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ పాల్గొన్నారు.

భూమన వ్యాఖ్యలు అభ్యంతరకరం : ఎంఎల్ఏ మురళీమోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) శ్రీవారి భక్తులకు ఎంతో నిస్వార్థంగా నూతన ఆలోచనలతో దర్శనాలను కల్పిస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుపై మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం అని, ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు ప్రస్థానం గురించి భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడారని, మొదటగా ఎవరి ప్రస్థానం ఎక్కడినుండి మొదలైందో ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. నిష్పక్షపాతంగా శ్రీవారి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తుంటే దాన్ని వక్రీకరించి ఛానల్, పత్రికలో చూపించడంతో పరువు నష్టం దావా వేశారని, రాజ్యాంగపరంగా ఆయన పరువుకు భంగం కలిగింది గనుక కోర్టును ఆశ్రయించడంలో తప్పు ఏముందని ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా ఉన్న సమయంలో తిరుమలలో అవినీతి, అక్రమాలు, మద్యం, టికెట్ల అమ్మకాలు వంటివి జరగలేదా, ఇప్పుడు జరగని దానిని జరిగినట్లుగా చూపించడం భావ్యం కాదన్నారు. విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్సి మునికష్ణ, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ. తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 22 ఆగస్టు 2025
4 పేజీలు
చిత్తూరు

కనీస వేతనాలకై అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి- కుప్పం: దేశవ్యాప్తంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం కుప్పం ఐసిడిఎస్ ఆఫీసు వద్ద అంగన్వాడీలు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నల్ల చీరలతో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కేపి.లలిత మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలకు ఒక రూపాయి కూడా వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా లబ్ధిదారులకు ఇబ్బంది కలిగించే ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాల్సింది పోయి ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గించి ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని, దీనిని తిప్పు కొడుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడీలు పెద్దఎత్తున పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. పోరాట ఫలితంగా ఇస్తున్న వేతనాలు కూడా నెలనెలా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని రకాల పనులు అంగన్వాడీల దగ్గర చేయిస్తూ పనిభారం పెంచుతోందని, రకరకాల యాపుల్లో పనిచేయమని ఒత్తిడి చేస్తున్నారని, దానికి తగ్గట్టు నెట్వర్క్ ఉన్న సిమ్‌లు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారు. అంగన్వాడీలకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కారం చేసే దిశగా ఆలోచించాలని కోరారు. అంగన్వాడీలు ప్రమీల, సరళ, కస్తూరి, భారతి పాల్గొన్నారు.

విజయపురం (నగరి): ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. గురువారం సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి పెరుమాళ్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయం వద్దకు చేరుకున్న వారు తమ డిమాండ్లను వ్యక్తం చేస్తూ నల్ల చీరలతో నిరసన తెలిపారు. అంగన్వాడీ నేతలు ధనకోటి, సుజాత, లత, శివగామి, విజయపురం అంగన్వాడీ వర్కర్స్ కళ జ్యోతి, సరస, హేమ, సుజాత, మునెమ్మ, దీప పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది గురువారం నల్ల చీరలతో బ్లాక్‌డే నిర్వహించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు నిరసన తెలిపారు. అనంతరం సిడిపిఓ కార్యాలయంలో బిపిసి ధనలక్ష్మి, సూపర్వైజర్ మాధవి లతలకు వినతిపత్రం సమర్పించారు. అంగన్వాడీ నేతలు శ్యామల, వెంకటరత్న పాల్గొన్నారు.

పలమనేరు: మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలం ఎదుట గురువారం సిఐటియు, ఐఎఫ్టుయు, ఏయుటిసి సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీలు బ్లాక్ డే నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా మాట్లాడుతూ అంగనవాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు పద్మమ్మ, లలితమ్మ, సరస్వతి, లక్ష్మి, నీరజ, రాధా పాల్గొన్నారు.

రొంపిచర్ల: అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని తహశీల్దార్ అమర్నాథ్‌కు గురువారం అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. గురువారం పులిచెర్ల ప్రాజెక్టు కార్యాలయం ఎదుట యూనియన్ అధ్యక్షురాలు సరస్వతి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సంపత్ కుమార్, శోభ, నాగరత్న, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్‌కు భూములిస్తున్న

రైతులను ఆదుకుంటాం..

కుప్పం ఆర్డీఓ శ్రీనివాసరాజు

రైతులతో మాట్లాడుతున్న కుప్పం ఆర్డీఓ శ్రీనివాసరాజు

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండలంలో నూతనంగా ఏర్పాటు కానున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి భూములందిస్తున్న రైతులను అన్నివిధాల ప్రభుత్వం ఆడుకుంటుందని ఆర్డీవో శ్రీనివాసరాజు పేర్కొన్నారు. గురువారం కిలాకీపోడు, కడిసిన కుప్పం, అంకిరెడ్డిపల్లి, బొందలగుంట, మణింద్రం తదితర గ్రామల ప్రజలతో రెవెన్యూ అధికారులు సమావేశమయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఎయిర్ పోర్ట్, పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు రైతులు పండించే కూరగాయలు ఎగుమతులు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. దీంతో తమ భూములను కోల్పోతున్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందించి, నివాస గృహాలు కూడా అందిస్తామన్నారు. దశలవారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. రైతుల సమస్యలు తెలుసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. తహశీల్దార్ కౌలేష్, కూటమి నేతలు మునస్వామి, నారాయణ చారి, రామ్మూర్తి, శ్రీనివాసులు రెడ్డి, గుర్రప్ప, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ హమాలీల పొట్టకొట్టద్దు..

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ఎస్‌పిడీసీఎల్ స్టోర్స్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ హమాలీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా కేంద్రంలోని విద్యుత్తు స్టోర్‌లో 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న హమాలీ కార్మికుల పొట్టకొట్టే విధంగా మూడో వ్యక్తికి టెండర్లు ఇవ్వాలని టెండర్ల ఆహ్వానించడం దారుణమని వెంటనే టెండర్లు ఆపి కార్మికుల సొసైటీకే ఇవ్వాలని గురువారం గిరింపేటలోని విద్యుత్ స్టోర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ స్టోర్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరోగ్యదాస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజులు మాట్లాడుతూ అధికారులు అనాలోచిత నిర్ణయం వల్ల మూడో వ్యక్తికి టెండర్లు పిలవడం దారుణమని, 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న 40

2 లో



S.GURUMURTHY
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ గురు సేజా ట్రేడర్స్
SRI GURU SEJA TRADERS
Master Franchise Partner
ఏ.పి.ఎన్. సోలార్
APN SOLAR
Save Environment & Save Electricity Bills
#2-184 Main Road, Yadamari (P&M),
Chittoor Dist, A.P. Pincode-517422
srigurusolar@gmail.com, www.apnsolar.com
9703382553
6303673881

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ హమాలీల పొట్టకొట్టద్దు..

కుటుంబాలు వీధిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సొసైటీగా ఏర్పాటు చేసుకొని కార్మికులే పీస్ రేటు పద్ధతులో పనిచేస్తుంటే నేడు ప్రభుత్వం, అధికారులు టెండర్లు పిలిచి మూడో వ్యక్తికి ఇవ్వాలని ఆహ్వానించడం దారుణమన్నారు. పనిచేసే కార్మికుల సొసైటీకి ప్రస్తుత ఉన్నా పద్ధతిలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోజువారి కూలీలకు కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పొట్ట కొట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటికే అనంతపురంలో కాంట్రాక్టులకు ఇచ్చారని తెలిపారు.ఈ పద్ధతి మానుకొని కార్మికులకే ఇవ్వాలని ప్రస్తుత రేట్లు పెంచి ఈఎస్ఐపీఎఫ్ పెంచాలని డిమాండ్ చేశారు. టెండర్లు రద్దు చేయకపోతే ఇప్పటికే సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని సెప్టెంబర్ 15వ తేదీ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. పీస్ రేట్ రద్దు చేసి నెలవారీ వేతనం ఇచ్చే విధంగా ప్రస్తుతం ఉన్న పద్ధతులోనే కార్మికుల సొసైటీకి టెండర్లు ఇవ్వాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, హమాలీ యూనియన్ నాయకులు ఆనంద్, సుకుమార్ కార్యదర్శి మురుగన్ గోవిందరాజులు, చిట్టిబాబు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా 'కుప్పం'

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా అవసరమైన ప్రణాళికలో సిద్ధం చేస్తున్నట్లు ఆర్టిసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు ఆహ్లాదకర ప్రాంతాలతో పాటు చారిత్రాత్మక ప్రాంతాలను కలుపుతూ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కుప్పంను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపుతున్నారని అందులో భాగంగానే పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కుప్పం మండలం కంగుంది దుర్గం ప్రాంతాన్ని గురువారం టిడిపి నేతలు, అధికారుల బృందంతో కలిసి ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం పరిశీలించారు. కుప్పం ప్రాంతంలో వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన అతి పురాతన ఆలయాలతో పాటు ఊటీని తలపించే పర్యాటక కేంద్రాలు ఉన్నాయని వాటన్నిటిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కంగుంది కోట చుట్టూ రోడ్డు, లైటింగ్, పర్యాటకుల కోసం పార్కింగ్ తదితర అంశాల గురించి చర్చించారు. కుప్పం ప్రాంత చారిత్రక సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబించేలా ప్రాజెక్టులు రూపొందించాలని ఇదివరకే సీఎం స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గంగమాంబ ఛైర్మన్ డిఎంకె రవిచంద్రబాబు, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, సర్పంచ్ ధన శేఖర్, గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

నేడు సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

మార్కెట్ యార్డు వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమలలోని కందూరు మార్గంలో ఉన్న మార్కెట్ కమిటీ యార్డులో 22వ తేదీ శుక్రవారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్నికైన కరణం శ్రీనివాసులు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి రోడ్డు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, క్రీడలు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి పలువురు ఎమ్మెల్యేలు జిల్లా స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరుకానున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు తెలిపారు. శ్రీనివాసులు నాయుడుకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి లోకేష్ నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏర్పాట్లల్లో సహకార సంఘ ఛైర్మన్ శివశంకర్, నాయకులు మల్లికార్జున మహేంద్ర అశోక్ జనార్ధన సదాశివ సుబ్రహ్మణ్యం యాదవ్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించాలి : కలెక్టర్

ప్రజాశక్తి- పూతలపట్టు: తల్లిదండ్రులు తమ పిల్లల్లోని నైపుణ్యాన్ని గుర్తించి ఆ దిశగా విద్యార్థుల అడుగుజాడలను ప్రోత్సహించాలని జిల్లా పాలనాధికారి సుమిత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వేము ఇంజనీరింగ్ కళాశాలలో రెండో రోజున మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ నేడు యువత సెల్‌ఫోన్ల ద్వారా పక్కదారి పడుతున్నారని అభిప్రాయపడ్డారని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. అనంతరం కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ గొప్ప ఆలోచనలతోనే విద్యార్థుల భవిష్యత్తు మారుతుందన్నారు. చెడు స్నేహానికి, చెడు వ్యసనాలకు దూరంగా ఉన్న విద్యార్థులే భవిష్యత్తులో రాణించగలరని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కిలారి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆశయాలను సాధించడానికి ఇది తొలి మెట్టు ఉన్నారు. విద్యార్థులు లెక్కల పై పట్టు సాధించాలని తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని కోరారు స్కిల్ సెట్ ద్వారా వారు అనుకున్నది సాధించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది చంద్రశేఖర్ సాయి శిరీష శశికళ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నే ప్రగతికి మూలం

జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి యుగంధర్

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం)

ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.యుగంధర్ బాబు కోరారు. గురువారం పలమనేరులోని బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ శాస్త్రీయ దృక్పథం దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో మూఢవిశ్వాసాల తొలగింపు కోసం కృషి చేస్తూ హత్య కాబడిన నరేంద్ర దబోల్కర్‌ను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా ఆగస్టులో నేషనల్ సైంటిఫిక్ టెంపర్‌డేను నిర్వహించామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు అరుణ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో గణిత అష్టావధానం నిర్వహించడం జరిగింది. ఎనిమిది మంది పృచ్ఛకులు అడిగే క్లిష్టమైన గణిత ప్రశ్నలకు అవధాని అబ్బురపరిచే సమాధానాలతో అత్యంత విజ్ఞానదాయకంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో సేవారత్న శ్రీపురం సీతారామయ్య, అధ్యాపకులు కృష్ణవేణి, రామకృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెవివి నాయకులు

అభివృద్ధి, సంక్షేమంలో వివక్ష తగదు: ఎంపీపీ

ప్రజాశక్తి- వి కోట: మండలంలో ప్రభుత్వపరంగా చేపట్టే అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల్లో వివక్ష తగదని ఎంపీపీ యువరాజ్ తెలిపారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం నూతనంగా వి.కోట మండలానికి వచ్చిన సచివాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో వైద్యనిపుణుల చేత సదరం సర్టిఫికెట్ పొందిన పింఛనుదారులను ఇప్పుడు రీ వెరిఫికేషన్ పేరుతో మండలంలో 56 పింఛన్ల వరకు పూర్తిగా తొలగించి 48 పింఛన్లకు రూ.15వేల నుంచి రూ.6వేల వరకు తగ్గించారన్నారు. మండలంలో మరోసారి రీవెరిఫికేషన్ పెట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందించేలా సంబంధిత సిబ్బంది బాధ్యత తీసుకోవాలన్నారు. కొత్తరేషన్ కార్డు మంజూరు, పాతకార్డులో చేర్పులు విషయంలో సిబ్బంది చొరవ చూపాలన్నారు. తాను ఎంపీపీగా కొనసాగిన గత 4 సంవత్సరాల కాలంలో ఎలాంటి పార్టీ విబేధాలు చూపకుండా ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలను అందించి సేవలు అదించామన్నారు. ప్రస్తుత అధికార పార్టీ కూడా అదేవిధమైన సేవలు అందించాలన్నారు.

మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీఓ

కార్వేటినగరం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కత్తెరపల్లి పరిధిలోని గోపిశెట్టిపల్లి సచివాలయం సంబంధించిన జగన్నాథపురం గ్రామంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ పివి.భువనేశ్వరి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ కూడా వైద్యసేవలలో భాగంగా అన్ని పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పంచాయతీ సెక్రటరీ హరికృష్ణ, సర్పంచ్ త్యాగు, చంద్రవల్లి, ఎంఎల్ అండ్ హెచ్‌పి జోత్స్నా, పవిత్ర, రేఖ, హెల్త్ అసిస్టెంట్ రామ మోహన్, ఏఎన్ఎం స్వర్ణ, మునేశ్వరి, 104 టెక్నీషియన్ మణికంఠ పాల్గొన్నారు.

30 మందికి వైద్య పరీక్షలు

సోమల: సోమల మండలం అన్నెమ్మగారిపల్లి పంచాయతీ రెడ్డివారిపల్లి సమీపంలోని యానాది కాలనీలో పెద్దఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిబ్బంది వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 10 గంటలకు జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు మండల ప్రత్యేక అధికారి జిల్లా ఇండస్ట్రీ అధికారి సూరిబాబు హాజరుకాగా వైద్య శిబిరాన్ని ఎంపీడీవో నారాయణ వైద్యాధికారి బాలాజీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామంలోని 12 కుటుంబాలకు చెందిన దాదాపు 50 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. వీరిలో ఒకరిద్దరికీ జ్వరం ఇతర సమస్యలు ఉండగా మిగిలిన వారికి జనరల్ వైద్య పరీక్షలను చేశారు. ఏపీవో షౌకత్, ఏపీఎం శివ, వీఆర్వో మునీశ్వర, పంచాయతీ కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

62 మందికి వైద్య చికిత్సలు

పెద్దపంజాణి: కోగిలేరు పంచాయతీలోని యానాది కాలనీలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ పులగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో మొత్తం 62 మందికి రక్త పరీక్షలు, ఈసీజీలు, మహిళలకు సంబంధించిన, చిన్నపిల్లలకు వైద్య చికిత్సలు నిర్వహించారు. వీరిలో నలుగురిని రాయలపేట, ఇద్దరిని పలమనేరు ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శారదాదేవి, డాక్టర్ మాధవి, టిడిపి నాయకులు మురహరిరెడ్డి, చెంగారెడ్డి, మాజీ సర్పంచి శివయ్య, ఎంపి హెచ్ఎస్.రాధాకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి.మాధవి, కావ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్వారీ తనిఖీలు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మైనింగ్ అధికారులు, తహశీల్దార్ గత కొన్ని రోజులుగా మండలంలో క్వారీల తనిఖీలు కొనసాగుతున్నాయి. మైన్స్ అధికారి సోమశేఖర్, రెవెన్యూ అధికారి లోకనాథ పిళ్ళై, బృందం గురువారం ప్రభుత్వ రిజిస్టర్‌లో ఉన్న క్వారీలకు వెళ్లి వాటి పనితీరును పుల్లూరు సుపర్వరాజపురం గ్రామాల పరిధిలో పరిశీలించారు. పరిశీలించిన ఆరు కార్యాల్లో కొన్ని క్వారీలు పని నిలిపివేయడం, ఒకటి రెండు క్వారీలలో పనులు జరుగుతూ ఉండడంతో వీటిని పరిశీలించిన అధికారులు సరిహద్దు రాళ్ళను రికార్డుల ప్రకారం సరి చూశారు. వారు మాట్లాడుతూ మండలంలో 40 క్వారీలు ఉన్నాయని అందులో భాగంగా గత వారం రోజులుగా క్వారీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అన్ని క్వారీలు పరిశీలిస్తామని అందులో ఎన్ని క్వారీలు నిబంధనల ప్రకారం పనిచేస్తున్నాయి, ఎన్ని క్వారీలు పని చేయడం లేదు, నివేదికని జిల్లా అధికారులకు అందిస్తామని తెలిపారు.

127 మంది మామిడి రైతులకు సాయం మంజూరు

ప్రజాశక్తి- రొంపిచర్ల: మండలంలో పోతాపురి మామిడి రైతులకు ప్రభుత్వం సాయం మంజూరు చేసిందని తహసీల్దారు అమర్నాథ్ తెలిపారు. రైతు సహాయ కేంద్రంలో గురువారం రైతులకు ప్రభుత్వ సాయంపై అవగాహన కల్పించారు. మండలంలో 127 మంది మామిడి రైతులు 627 మెట్రిక్ టన్నుల మామిడికాయలను విక్రయించారని, వారి బ్యాంక్ ఖాతాలలో కిలోకు 4 రూపాయలవంతున నిధులు జమ చేస్తామని తెలిపారు. రైతులు బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఆధార్ కార్డులను తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు. నిధుల మంజూరుకు జిల్లా కలెక్టర్ నివేదిక పంపుతామని తెలిపారు. రైతుల జాబితాను రైతు సహాయ కేంద్రాల్లో ప్రకటిస్తామని తెలిపారు. మామిడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు అమర్నాథ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రావణి, మామిడి రైతులు పాల్గొన్నారు.

200 బస్తాల యూరియా పంపిణీ

సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని చంద్రశేఖరపురం సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు 200 బస్తాల యూరియా పంపిణీ చేపట్టినట్టు సింగల్ విండో ఛైర్మన్ హేమచంద్ర నాయుడు తెలిపారు. రైతులు యూరియా బస్తా రూ.280లు చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిపారు.

కందూరులో ముమ్మరంగా ఫాగింగ్

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని వీధులలో దోమల నివారణ కోసం ఫాగిన్ యంత్రం ద్వారా పంచాయతీ ఆధ్వర్యంలో వాకింగ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి జయశంకర్ మాట్లాడుతూ దోమల నివారణ కోసం ఇదివరకే మురికినీటి కాలువల శుభ్రం చేయడం, వీధులలో పిచ్చి మొక్కలు తొలగించడం, ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేశామని అయినా దోమల నివారణ కోసం మిలాథిన్ ద్రావణాన్ని ఫాగింగ్ మిషన్లో వేసి పొగను వీధులలో వదిలినట్టు తెలిపారు. ప్రజలు ప్రతిరోజు తమ ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ వాహనాలలో తడి పొడి చెత్త విడివిడిగా వేసి పంచాయతీ వారికి సహకరించాలని కోరారు.

నల్లిసెట్టిపల్లిలో పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి- తవణంపల్లి: మండలంలోని నలిశెట్టిపల్లిలో రైతులకు వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. నత్రజని ఎరువులను (యూరియా) ఎక్కువ వాడడం వల్ల కలిగే దుష్ప్రయోజనాలను, సేంద్రీయ ఎరువులు, జీవనఎరువుల, నానో యూరియా వాడడం వలన కలిగి ప్రయోజనాలను వివరించడం జరిగింది. అలాగే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద వరి, రాగి, కంది పంటల బీమా పథకం అమలు చేస్తున్నారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి.ప్రవీణ, వ్యవసాయ విస్తరణ అధికారిని వందన, రైతులు పాల్గొన్నారు.

మల్లకుంటలో గ్రామసభ

ప్రజాశక్తి- తవణంపల్లి: మల్లకుంట రైతుసేవ కేంద్రంలో ఉద్యానవన అధికారిణి సాగరిక ఆధ్వర్యంలో గుజ్జు పరిశ్రమకు మామిడి కాయలు తోలిన రైతుల జాబితా పరిశీలన కొరకు గురువారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాగరిక మాట్లాడుతూ రైతుల జాబితాను చదివి వినిపించడం జరుగుతుందని, ఏవైనా పొరబాటు ఉంటే సరిదిద్దుబాటు చేసుకోవాలని, బ్యాంకు పేరు, బ్యాంకు ఖాతా నెంబర్, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేవో సరిచూసుకోవాలని, రెండు రోజులపాటు రైతు సేవాకేంద్రాల జాబితాలో ఉంటుందని ఏదైనా తప్పులు ఉంటే సరిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్.ఐ.కరీమునిస్సా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ బాల్యవివాహ నిరోధక చట్టం, ఫోక్సో చట్టం, హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, శక్తి యాప్ ప్రాముఖ్యతపై ఎంపిపి ప్రభుత్వ పాఠశాలలో గురువారం మహిళా స్టేషన్ ఎస్ఐ కరీమునిస్సా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మీరంతా భవిష్యత్తు పౌరులని అందుకే చిన్న వయసులోనే మీకు మంచి చెడు తెలిసేలా అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం ఉందన్నారు. ఎవరైనా అనవసరంగా తాకితే, మీకు అసౌకర్యంగా అనిపిస్తే వెంటనే నమ్మకమైన గురువు, తల్లిదండ్రులకు, పోలీసులకు చెప్పాలని కోరారు. బాలికలు 18 సంవత్సరాలు పూర్తిచేయక ముందే పెళ్లి జరపడం చట్ట విరుద్ధమని, చిన్న వయసులో పెళ్లి చేస్తే చదువు ఆగిపోవడంతోపాటు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. ఫోక్సో చట్టం చాలా కఠినమైనదని 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులు జరిగితే దానికి కఠినమైన శిక్షలు ఉంటాయని, అత్యవసర పరిస్థితుల్లో 112 (ఎమర్జెన్సీ నంబర్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే సహాయం అందిస్తామని తెలిపారు.

వైభవంగా సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి- విజయపురం (నగరి): వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన సరస్వతీ దేవి విగ్రహాన్ని గురువారం వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ పాఠశాలలో చదివి ఎందరో ఉన్నత శిఖరాలు అధిరోహించారు. కొంతకాలం క్రితం పాఠశాలలో సమావేశమైన ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ సరస్వతి విగ్రహం ఏర్పాటు చేయాలన్న అంశం చర్చకు వచ్చింది. దీంతో విగ్రహ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభం కాగా పలువురు దాతలు ముందుకు వచ్చారు. ధనలక్ష్మి, రామకృష్ణ అనే దాతలు విగ్రహాన్ని అందించగా, పాళేగారు శాంతి గోపి అనే దాతలు వేదిక నిర్మాణానికి దాతలుగా వ్యవహరించారు. కొల్లు వెంకటేశులు శెట్టి, ఢిల్లీబాబు శెట్టి పూజా సామగ్రిని అందజేశారు. పీడీ సురేష్‌బాబు దాతలందరినీ సమన్వయ పరచడం, ప్రధానోపాధ్యాయులు కె.శ్యామల అనుమతులకు సంబంధిత వ్యవహారాలు చూసుకోవడంతో సరస్వతి దేవి విగ్రహ రూపంలో పాఠశాలలో కొలువుదీరింది. విగ్రహ ప్రతిష్ఠ, హోమాపూజలు, కుంభాభిషేకం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు డీసీసీ కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మి, రిటైర్డ్ డీవైఈవో ప్రభాకర్ రాజు, పారిశ్రామికవేత్త సరస్వతి రాజగోపాల్ రాజు, రిటైర్డ్ ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రోన్‌కు చిక్కిన జూదరులు

7 సెల్ ఫోన్లు, 2 ద్విచక్ర వాహనాల సీజ్

పేకాట స్థావరంపై డ్రోన్ తో ఇంటెలిజెన్స్ సీఐ నిఘా

ప్రజాశక్తి- రొంపిచర్ల: అటవీ ప్రాంతంలో కొందరు జూదం ఆడుతున్నారని సమాచారంతో ఇంటెలిజెన్స్ పోలీసులు డ్రోన్ కెమెరాతో జూదరులను పట్టుకున్న సంఘటన కల్లూరు సర్కిల్ పరిధిలోని రొంపిచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చిత్తూరు ఇంటెలిజెన్స్ సీఐ సూర్యనారాయణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గానుగుచింత గ్రామపంచాయతీలోని జగడంవారిపల్లి అటవీ ప్రాంతంలో నిత్యం జూదం ఆడుతున్నారని స్థానికులు పోలీసులకు తెలిపిన పట్టించుకోవడంలేదని కొందరు స్థానికులు ఇంటెలిజెన్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సీఐ సూర్యనారాయణ రంగంలోకి దిగారు. చిత్తూరు నుంచి పోలీసు సిబ్బంది జూదరులను పట్టుకునేందుకు రహస్యంగా తరలివచ్చారు. అయితే అక్కడ అటవీ ప్రాంతం కావడంతో జూదరులను పట్టుకునేందుకు కష్టంగా మారింది. దీనివల్ల డ్రోన్ కెమెరా సాయంతో మామిడి తోటలో జూదమాడుతున్న గానుగు చింత నగిరికి చెందిన ఎస్.మురళి, జగడంవారిపల్లికి చెందిన జి.రెడ్డిప్రసాద్, చంద్రగిరికి చెందిన ఏ.విశ్వనాథ, పెద్దమల్లెలకు చెందిన ఎన్.షౌకత్, కెవిపల్లికు చెందిన ఏ.ఆనంద్, కాకులారం పల్లికి చెందిన కె.రమణారెడ్డి, ముప్పిరెడ్డిగారి పల్లికు చెందిన రెడ్డప్పలను అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.13890లు నగదును, రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

హెల్మెట్ కుటుంబానికి రక్ష : డీఎస్పీ

నగరిలో..

ప్రజాశక్తి- విజయపురం (నగరి): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వారి జీవితానికే కాదు కుటుంబానికి కూడా రక్షణ అని డీఎస్పీ సయ్యద్ అబ్దుల్ అజీజ్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా నియమాలు, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఓంశక్తి ఆలయ బైపాస్ సర్కిల్ నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఏకాంబరకుప్పం రైల్వేస్టేషన్ వరకు హెల్మెట్లు ధరించి పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటుచేసి హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు, రవాణా శాఖ అధికారులు జరిమానా విధిస్తున్నారనే భయంతో కాకుండా స్వీయ రక్షణకు వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. రహదారి భద్రత వ్యక్తిగత, సమాజ ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. సీఐ విక్రమ్, ఎస్ఐలు విజయ్‌నాయక్, తేజశ్విని, పోలీసులు పాల్గొన్నారు.

కార్వేటినగరం : ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించేందుకు కార్వేటినగరం పోలీసుశాఖ, ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్వేటి నగరంతో కలిసి హెల్మెట్ ధరించే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. కనుక యువత హెల్మెట్‌ను ఫ్యాషన్‌గా కాకుండా భద్రతగా చూడాలని సూచించారు. ఈసందర్భంగా సీఐ హనుమంతు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తామని, అందరికీ అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి, అధ్యాపకులు సుబ్బారావు, రఘురాం లత, జోగి ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

భూ తగాదాల్లో వ్యక్తి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: గతంలో పొలం దగ్గర ఇరువర్గాల ఘర్షణ పడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పిల్లారి కుప్పం గ్రామంలో బాలయ్య కుమారుడు మునస్వామికి అదే గ్రామంలో కుప్పయ్య కుమారుడు జగన్నాథం కుటుంబాల మధ్య భూమి తగాదాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో గురువారం జగన్నాథం మునుస్వామి ఇంట్లో ఉన్న సమయంలో ట్రాక్టర్ తీసుకెళ్లి ప్రహరీ గోడను ఢీకొని ఆరుబయట ఉన్న మునస్వామిపైకి ట్రాక్టర్‌ను పోనిచ్చారు. దీంతో మునిస్వామికి రక్తగాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. గ్రామాలలో ఇలాంటి ఘటనలకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జగన్ ది 'కల్తీ' రాజకీయం

టిటిడి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం

ప్రజాశక్తి- కుప్పం: టిటిడి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసిపి వాళ్లకు లేదని హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా జగన్ బ్యాచ్ కల్తీ రాజకీయం చేస్తుందని టిటిడి పాలకమండలి సభ్యుడు వైద్యం శాంతారామ్ మండిపడ్డారు. కుప్పం టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఒక్కసారి అయినా తన భార్యతో కలిసి వచ్చి శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారా అంటూ ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డిని టిటిడి ఛైర్మన్ గా చేసి తిరుమలను భ్రష్టు పట్టించారని సేవా టికెట్లతో పాటు పాప వినాశం దగ్గర ఉన్న దశాబ్దాలనాటి వృక్షాలను నేలమట్టం చేసి అందిన కాడికి దోచుకున్న కరుణాకర్ రెడ్డికి టిటిడి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. గతంలో జగన్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తిరుమలలో పింక్ డైమండ్ మిస్సింగ్ అంటూ నానా రాద్ధాంతం చేశారని అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత పింక్ డైమండ్ గురించి ఎందుకు పట్టించుకోలేదంటూ ప్రశ్నించారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు గురించి మాట్లాడే అర్హత కరుణాకర్ రెడ్డితో పాటు వైసిపి నేతలకు లేదని, తమ పాలకమండలి అవినీతి చేసిందని నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మహత్యాన్ని దశ దిశలా వ్యాపింప చేయటానికి భగవంతుడు తమకు అవకాశం కల్పించారన్న విశ్వాసంతో పని చేస్తుంటే వైసిపి వాళ్లు కల్తీ రాజకీయాలు చేస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి ఎలాంటి అక్రమాలు చేశారన్నది త్వరలోనే సాక్ష్యాధారాలతో బయటకు వస్తుందని హెచ్చరించారు. రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్, ఏఎంసి ఛైర్మన్ మునిరాజు, మాజీ ఎంసి ఛైర్మన్, సత్యేంద్ర శేఖర్, మణి, రెస్కో డైరెక్టర్ మురళి, సర్పంచ్ సంతోష్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జొన్నలు పంపిణీ

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని ఓఎన్. కొత్తూరు గ్రామపంచాయతీలో గురువారం మాజీ జడ్పిటిసి బెటప్ప నాయుడు ఆధ్వర్యంలో పాడి రైతులకు ప్రభుత్వం రాయితీ ద్వారా అందిస్తున్న జొన్నలను పంపిణీ చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జొన్నలు అవసరమైన రైతులు సచివాలయంకి వెళ్లి జొన్నలను తీసుకోవాలని ఆయన కోరారు. నాయకులు సత్యప, లోకేష్, శివ, రైతులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్టకు అనుమతి తప్పనిసరి: సిఐ

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: వినాయక చవితి పురస్కరించుకుని వీధుల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని గంగాధర నెల్లూరు సీఐ శ్రీనివాసంతి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వినాయక ప్రతిమ ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే పోలీసు శాఖ పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు.

తవణంపల్లి: వినాయక చవితి వేడుకలకు ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ చిరంజీవి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను జరుపుకునేందుకు ప్రతి గ్రామంలోని నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుశాఖ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ముందుగా గణేష్ ఉత్సవ్ డాట్ నెట్ వెబ్సైట్లో పూర్తి వివరాలను వెబ్సైట్లో పొందుపరిచి పోలీస్ అనుమతులు పొందవచ్చు అని తెలిపారు. వినాయక చవితి వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. చవితి వేడుకల నిర్వాహకులు తక్షణమే ఆన్లైన్లో రిజిస్టర్ అయ్యి అనుమతులు తీసుకోవాలని సూచించారు.

పాలసముద్రం: గణేష్ విగ్రహాలను పెట్టాలనుకున్న వారు కచ్చితంగా ఆన్‌లైన్ ద్వారా పోలీసు పర్మిషన్ కోసం అప్లై చేసుకోవాలని, పోలీసులు విగ్రహం ప్రతిష్టించే ప్లేసును పరిశీలించి పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విగ్రహం దగ్గర వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విగ్రహంను నిమజ్జనం చేసే రోజుల్లో కూడా పోలీసులకు తెలియచేయాలి, మైకు పెట్టుకోవడానికి కూడా పర్మిషన్ తీసుకోవాలని పోలీసులు తెలిపారు.

చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని కొమరగుంట గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల దగ్గర పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌లో వ్యర్థాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ కార్యక్రమాలను, రికార్డులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురుషోత్తం గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం మాట్లాడుతూ ఇంటింటికీ చెత్తసేకరణకి సంబంధించిన ఐవిఆర్ఎస్ కార్యక్రమం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. సర్పంచ్ ద్రాక్షాయణి, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది హరిత రాయబారులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు..!

కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్

ప్రజాశక్తి- రామకుప్పం: సమాజంలో ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవితం గడపాలని గ్రామీణ సీఐ మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని విజలాపురం గ్రామస్తులతో గురువారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాన్ని నాశనం చేసుకోవడమే కాకుండా వారి కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీఎస్పీ పార్థసారథి ఆదేశాలు మేరకు గ్రామాల్లో పేద ప్రజలు గంజాయి, మద్యం ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోనేందుకు ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నమన్నారు. ప్రజలు పోలీసులతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకట మోహన్, ట్రైనీ ఎస్సై మధుసూదన్, టిడిపి రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, రామ్మూర్తి, గుర్రప్ప, వెంకట్రామ గౌడు, శ్రీనివాసులు రెడ్డి, కుమార్, కృష్ణారెడ్డి, భువనరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మంజునాథ్ పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపును పరిశీలించిన జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో గురువారం 600 మంది గిరిజనులకు ప్రత్యేక వైద్యశిబిరాల ద్వారా వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగిందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి విద్యాధరి పేర్కొన్నారు. గురువారం పెనుమూరు మండలంలోని చిప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాల్యం ఎస్టి కాలనీలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని ఎస్టీ జనాభా నివాస ప్రాంతాల్లో గురువారం చిత్తూరు, విజయపురం, పెనుమూరు, నింద్ర, కార్వేటినగర్, యాదమరి, గంగవరం, పెద్దపంజాని, శాంతిపురం, సోమల మండలాల్లో ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని, ఇందులో ఎస్టీ జనాభాకు ఆరోగ్య సేవలు రక్త పరీక్ష, మూత్ర పరీక్ష, బిపి, షుగర్, ఈసీజీ, హెచ్ బి, కిడ్నీ పరీక్ష, మలేరియా, డెంగు, సికిల్ సెల్ అనిమియా పరీక్ష, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ కేన్సర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్యశిబిరాల్లో సుమారు 600 మంది గిరిజనులకు వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. పాల్యం ఎస్టీ కాలనీలో 56 మందికి వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, మొత్తం 56అవుట్ పేషెంట్లకు 329 వైద్యపరీక్షలు నిర్వహించారని అందులో 17 మంది ఈసీజీ, 54 మంది హిమోగ్లోబిన్, 54 మంది ఆర్‌బిఎస్, 54 మంది బిపి, 17 మంది టీబీ, 29 మంది సికిల్ సెల్ స్క్రీనింగ్, 26 మంది సిబిసి, 26 మంది ఎల్‌ఎఫ్‌టి, 26 మంది ఆర్‌ఎఫ్‌టి, 26మంది సిరాలజీ పరీక్షలు చేయించుకున్నారని జెసి తెలిపారు.

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి : కలెక్టర్

బిసి హాస్టల్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్‌పిఎస్ సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో పూతలపట్టు ఎంఎల్‌ఎ కె.మురళి మోహన్‌తో కలసి ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్ భవన నిర్మాణ శంఖుస్థాపన, భూమి పూజ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో సావిత్రమ్మ డిగ్రీ కళాశాలలో అదనపు సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా బాలికల బిసి హాస్టల్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో నాణ్యమైన మౌలిక సదుపాయాల కల్పన మరింత జరగాల్సిన అవసరముందని, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఎన్‌పిఎస్ సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలపై గల విశ్వాసంతో ఈ ఆర్థిక సంవత్సరంలో 200 మందికి పైగా విద్యార్థులు కళాశాలలో చేరారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా వసతులు ఏర్పాట్లు పూర్తి చేయాలసిన అవసరం ఉందని, కళాశాల ప్రిన్సిపల్‌తో సమన్వయం చేసుకుని కళాశాలను మరింత మెరుగ్గా అభివీద్ధి చేస్తామన్నారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలోని దాతలు ముందుకు వచ్చి చిత్తూరులో ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వ బిసి బాలికల వసతి గహం భవన నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని, ఇది శుభపరిణామమన్నారు. ప్రపంచానికి వెలుగునిచ్చేది చదువు, జ్ఞానమని నమ్మిన కలెక్టర్ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మించనున్న బిసి బాలికల వసతి గృహ

నిర్మాణానికి అనుమతుల మంజూరులో చొరవ చూపడంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్న వెంకటేశ్వర చౌదరి, తేజోమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. హాస్టల్ సౌకర్యాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చూడ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ బిసి హాస్టల్ ఏర్పాటుకు స్థలం అందించి నిర్మాణానికి కృషి చేస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.